1 St Happy Work Anniversary. Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు        తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2  సంచిక : 122  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 16 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02 ISSUE : 122 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 16 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

# జనసేన పార్టీకి దిశదశ లేదు

- బాలినేని ఆస్తులు ఎక్కడ పోగొట్టుకున్నారో అందరికీ తెలుసు'
- పవన్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు
- చంద్రబాబుకు ఊడిగం చేయడానికే పవన్ జనసేన స్థాపించారు
- పవన్ ప్రజల కోసం పోరాడే వ్యక్తి కాదు.. కుటుంబం కోసమే పోరాటం చేస్తారు'
- "కాపు సామాజికవర్గంపై చంద్రబాబు అనేక దుశ్చర్యలు చేశారు
- జనసేన నిర్వహణను చూసేది చంద్రబాబే
- జనసేనలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు చంద్రబాబు మనుషులే.

**తాడేపల్లి**

పిఠాపురం జయకేతనం సభలో పవన్ ఏం మాట్లాడారో ఆయనకే తెలియలేదని వైఎస్సాం "సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. జనసేన పార్టీకి దిశదశ లేదని.. పవన్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబుకు ఊడిగం చేయడానికే పవన్ జనసేన స్థాపించారని.. పవన్ ప్రజల కోసం పోరాడే వ్యక్తి కాదు.. కుటుంబం కోసమే పోరాటం చేస్తారు" అంటూ అంబటి దుయ్యబట్టారు. "కాపు సామాజికవర్గంపై చంద్రబాబు అనేక దుశ్చర్యలు చేశారు.

- మిగతా3లో





# భారత్‌కు ఆ రెండు టెస్లా కార్లు!

- సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు
- కార్ల విక్రయాలను ప్రారంభించడానికి సన్నాహాలు
- హెూమోలోగేషన్ అనేది.. ఒక వాహనం రహదారికి యోగ్యమైనది
- అమెరికన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తూనే ఉంది.

# యువరక్తం రావాలి

## అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం
## మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం

- దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం.
- రాజకీయాల్లోకి వచ్చే మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు..
- ప్రతి టీడీపీ కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలి
- తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నా
- అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలి
- గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు
- టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది.



**పశ్చిమగోదావరి**

ప్రతి టీడీపీ కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. ప.గో.జిల్లా తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.." గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా

- మిగతా3లో




# నన్ను కూడా కొట్టారు.. ఏడు రోజులు జైలు తిండి తిన్నా

- అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగింది
- అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు
- మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదాలు ఇచ్చేవాళ్లం
- నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను
- అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు.



# 'రాహుల్‌కు వియాత్నాంపై అంత ఇంట్రెస్ట్ ఏమిటో?'

- రాహుల్ వియాత్నాం పర్యటనను ప్రధానంగా టార్గెట్ చేశారు
- వియాత్నాం పర్యటనలు పదే పదే చేయడంపై రాహుల్ గాంధీనే క్లారిటీ ఇవ్వాలంటూ ఎద్దేవా
- రాహుల్ పర్యటనపై బీజేపీ మరోసారి విమర్శల వర్షం

# ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం



- హిందీ తప్పనిసరి అని అందులో ఎక్కడా చెప్పలేదు: పవన్ కళ్యాణ్
- భాషా వివాదంపై స్పందించిన పవన్ కళ్యాణ్..
- జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- సోషల్ మీడియాలో స్పందించిన జనసేనాని
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు

**అమరావతి**

భాషా వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన పవన్.. ఒక భాషను బలవంతంగా విధించడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదన్నారు. ఈ రెండూ భారత జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడవన్నారు. హిందీని ఒక భాషగా తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు పవన్. నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ 220 హిందీని అమలు చేయనప్పుడు.. దాని విధింపు గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ఎందుకు అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇలా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం–2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు,

- మిగతా3లో




# ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం

- ఎంపీలు, ఎమ్మెల్యేలకు అవార్డులు!
- ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమం
- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేసే వారికి అవార్డులు
- పార్టీలకు అతీతంగా అవార్డుల ప్రదానం ఉంటుందన్న కూటమి ప్రభుత్వం

**అమరావతి**

ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఎంపీలు, ఎమ్మెల్యేలను మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎవరైతే ప్రజా సమస్యలు తెలుసుకుని వారి కోసం అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేస్తారో వారికి

- మిగతా3లో



# పాకిస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై మరో దాడి

- చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో ఆర్మీ కాన్వాయ్ లక్ష్యంగా దాడి
- పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించినట్లు సమాచారం
- గత 24 గంటల్లో ఇది రెండో దాడి

# యువరక్తం రావాలి..

-మొదటిపేజీ తరువాయి

ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం.

**అందుకే పొత్తు..**

గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు ఫైట్ చేయటం. నేను ఫైట్‌నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన



వాటిని సంక్షేమానికి వాడుతున్నాం.

**యువరక్తం రావాలి..**

టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదే.

**మహిళలు సిద్ధంగా ఉండాలి..**

ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నా. పార్టీ సభ్యులు ఆఫీసుకి వస్తే సొంత బంధువుల మాదిరిగా అల్పాహారం, విందు ఇచ్చి పంపించే పార్టీ ఒక్క టీడీపీయే. నిన్న కన్నా నేడు ఇంకా బాగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. అలాగే కార్యకర్తలూ సిద్ధంగా ఉండాలి. మీ మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నికలను గుర్తుపెట్టుకోవాలి. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి. ఇవాళ మగవారితో సమానంగా ఆడబిడ్డలూ పోటీపడే అవకాశం వచ్చిందని" చెప్పారు.

# జనసేన పార్టీకి దిశదశ లేదు

-మొదటిపేజీ తరువాయి

జనసేన నిర్వహణను చూసేది చంద్రబాబే. జనసేనలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు చంద్రబాబు మనుషులే. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఏమైంది?. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై పిఠాపురంలో పవన్ ఎందుకు మాట్లాడలేదు?. గతంలో బీజేపీ నేతలపై పవన్ అనేక విమర్శలు చేశారు. పవన్ ఊసరవెల్లిలా ప్రవర్తిస్తున్నాడు. రాష్ట్రంలో జనసేన నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారు. పవన్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారు. కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకమని.. పవన్ ఆయన అన్నకు ఎమ్మెల్యే సీటు ఇప్పించుకున్నారు" అంటూ అంబటి రాంబాబు ధ్వజమెత్తారు.

**అధికారం కోసం పార్టీలు మారే వ్యక్తి బాలినేని..**

బాలినేని శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలకు అంబటి కౌంటర్ ఇస్తూ.. బాలినేని శ్రీనివాస్‌రెడ్డి చరిత్ర ఏంటి?. అధికారం కోసం పార్టీలు మారే వ్యక్తి బాలినేని.. ఆయన ఆస్తులు ఎక్కడ పోగొట్టుకున్నారో అందరికీ తెలుసు. జగన్ బొమ్మ పెట్టుకుని గెలిచిన బాలశౌరి కూడా ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. పవన్ కల్యాణ్ అసెంబ్లీకి రావటానికి 16 ఏళ్లు పట్టింది. అదికూడా అన్ని పార్టీలు కలిస్తేనే ఆ అవకాశం వచ్చింది.



వైఎస్ జగన్ ఢిల్లీని ఢీకొట్టి, పోరాటం చేసి పదేళ్లకే సీఎం అయ్యారు' అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. "టీడీపీ కోసం పుట్టిన పార్టీ జనసేన. చంద్రబాబును కాపులు నమ్మరు. కాబట్టి జనసేన పార్టీని పవన్ చేత ఏర్పాటు చేయించారు. జనసేనను నడిపేదంతా చంద్రబాబే. రెండు పార్టీల మద్దతుతో పవన్‌కు 21 సీట్లు వచ్చాయి. వాపును చూసి బలుపు అనుకుంటున్నారు. జనసేనలో ఉన్నవారంతా చంద్రబాబు మనుషులు, వైఎస్సార్‌సీపీ బహిష్కరించిన వారే

**బాలినేని కామెంట్స్ కు అంబటి కౌంటర్**

..రాష్ట్ర ప్రజలకు ఏం మేలు చేయబోతున్నారో చెప్ప లేదు. ఎర్రకండువా నుండి కాషాయ రంగు వేసుకునే వరకు పవన్ వచ్చారు. అసలు ఎప్పుడు ఏ వేషం వేస్తారో జనానికి అర్థం కావటం లేదు. ఏ వ్యూహం, సిద్ధాంతం లేకుండా మారిపోతున్న వ్యక్తి పవన్. జనసేన నేతలంతా ఇసుక, మద్యం దోపిడీలో మునిగి పోయారు. బియ్యం, విజిలెన్స్, దాడులు, డబ్బులు.. ఇదే పనిలో ఒక మంత్రి ఉన్నారు. ఇంత దోపిడీ చేస్తుంటే పవన్ ఏం చేస్తున్నారు? అధికారం, సినిమా గ్లామర్ ఉన్నందున జనం వస్తారు. అంతమాత్రానికే ఏదేదో ఊహించుకోవద్దు. పవన్ సీఎం అయ్యే అవకాశం లేదని కాపులకు సినిమా క్లయిమాక్స్ లో తెలుస్తుంది. నాగబాబుకు కొత్తగా ఎమ్మెల్సీ వచ్చేసరికి ఏవేవో కలలు కంటున్నారు. ఎన్నికలలో అవసరం తీరాక వర్మను తరిమేశారు. వర్మకి కనీసం మర్యాద అయినా ఇవ్వండి. పిఠాపురాన్ని మీ అడ్డా అనుకోవద్దు. ఉత్తరాది అహంకారం అంటూ అవకాశం వాద రాజకీయాలు చేయటం పవన్‌కే చెల్లింది" అని అంబటి రాంబాబు దుయ్యబట్టారు.

# ఖజానా నిల్.. బిల్లులు ఫుల్..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక శాఖతో తలెత్తిన వివాదం నేపథ్యంలో పలు అంశాలు తెరపైకి వచ్చాయి. బిల్లుల చెల్లింపుపై ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానం అమలు చేయాలని కాంట్రాక్టర్లు మొదట్నుంచి డిమాండ్ చేస్తున్నారు. సీఎఫ్ఎంఎస్ విధానంలో అమలు చేస్తున్న విధానాల్లో లోపాలను కాంట్రాక్టర్లు ఎత్తి చూపుతుంటే తమ చేతుల్లో ఏముందని అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 7వేల మంది కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.3వేల కోట్ల రుపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మార్చి నెలాఖరులోగా బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేయడం కోసం బకాయిల్లో కొంత మేరకు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. ఏపీలో కాంట్రాక్టర్లు చేపట్టిన హై ఇంపాక్ట్ పనులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పనులు, పోలవరం పునరావాస కాలనీల నిర్మాణం, పీహెచ్‌సీల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు, కాల్వల మరమ్మతులు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, హౌసింగ్, డ్రైనేజీ వంటి పనులు కూడా చేశారు. గత ఐదేళ్లలో చేపట్టిన పనులతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలలుగా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు కూడా భారీగా బకాయి పడ్డారు. నియోజక వర్గాల్లో అత్యవసరం చేపట్టాల్సిన పనుల్ని స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులతో ఆగమేఘాలపై పనులు అప్పగించి పూర్తి చేయించారు. బిల్లుల చెల్లింపు వ్యవహారంలో గత ఐదేళు ్లగా కొత్త పద్ధతులు మొదలయ్యాయి. ముందు పూర్తి చేసిన పనులకు ముందుగా చెల్లించే విధానానికి తిలోదకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే పద్ధతి అనుసరిస్తున్నారు. బడా కాంట్రాక్టు సంస్థలకు మాత్రమే చెల్లింపులు చేస్తూ చిన్నాచితక కాంట్రాక్టర్లను వదిలేస్తున్నారనే




ఆరోపణలు ఉన్నాయి. ఎల్వోసిల నుంచి చెల్లింపుల వరకు కొందరికే ప్రాధాన్యత ఇవ్వడంపై కాంట్రాక్టర్లలో అసహనం నెలకొంది. ఈ క్రమంలో రాయలసీమలోని చిత్తూరు, కడప, పులివెందులలో చేసిన పనులకు బిల్లులు చెల్లించడం వెలుగు చూసింది. అయా ప్రాంతాల్లో చేపట్టిన పనుల్ని క్యాపిటల్ హెడ్స్ నుంచి నిధులు కేటాయించడంతో ప్రభుత్వం మారినా వాటికి నిధుల కొరత లేకుండా చెల్లింపులు జరిగిపోయినట్టు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆర్థిక శాఖ బాధ్యులు సూచించిన వారికి మాత్రమే చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో నష్టపోయినట్టే ఇప్పుడు కూడా చిన్న కాంట్రాక్టర్లు రోడ్డున పడుతున్నారని చెబుతున్నారు. కాంట్రాక్టర్లకు ఏప్రిల్ వరకు బిల్లులు చెల్లించలేమని ఆర్థిక శాఖ అధికారులు తేల్చి చెప్పడం కాంట్రాక్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది. బిల్లుల చెల్లింపు ప్రాధాన్యతలు ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఇందులో ఆర్థిక శాఖ పాత్ర నామమాత్రంగా ఉందని చెబుతున్నారు. బిల్లుల చెల్లింపు కోరుతూ ఆర్థిక శాఖకు కాంట్రాక్టర్లు వచ్చినపుడు కూడా ప్రభుత్వ పెద్దలను సంప్రదించాలని సెక్రటరీ సూచించినట్టు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి బిల్లులకు చెల్లింపుకు అనువుగా లేదని, ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు, తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలకు అతి కష్టమ్మీద నిధులు సమీకరిస్తున్నట్టు వివరించినట్టు చెబుతున్నారు. కాంట్రాక్టర్ల సమస్యపై అధికారులకు సానుభూతి ఉన్నా ఖజానా ఉన్న పరిస్థితుల్లో చెల్లింపులపై సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని ఏపీ ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. కొందరికే చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణల్ని కూడా ఆర్థిక శాక వర్గాలు తోసిపుచ్చాయి. ప్రాధాన్యత క్రమంలో అందరికి పెండింగ్ బిల్లుల్ని క్లియర్ చేస్తున్నట్టు చెప్పారు. 2014-19 మధ్య కాలంలో పెండింగ్ ఉన్న బిల్లుల్ని ఇప్పుడు క్లియర్ చేస్తున్నట్టు తెలిపారు. బిల్లులు ఎవరికి చెల్లించాలనే నిర్ణయం అధికారుల వద్ద ఉండదనే సంగతి కాంట్రాక్టర్లకు కూడా తెలుసని, ప్రభుత్వంతోనే ఈ వ్యవహారాన్ని తేల్చుకోవాలని సూచిస్తున్నారు.

## ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం

-మొదటిపేజీ తరువాయి

బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. "జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాషతో పాటు తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది. హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ ప్రకారం.. విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏదైనా రెండు భారతీయ భాషలను(తమ మాతృభాషతో సహా) నేర్చుకునే సౌలభ్యాన్ని కలిగి ఉంటారన్నారు. హిందీ వద్దనుకుంటే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలీ, మైతేయి, నేపాలీ, సంతాలి, ఉర్దూ లేదా మరే ఇతర భారతీయ భాషనైనా ఎంచుకోవచ్చన్నవారు. బహుళ-భాషా విధానం ఎంపికతో విద్యార్థులను ప్రోత్సహించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశం గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడడానికి ఉపకరిస్తుందన్నారు. రాజకీయ ఎజెండాల కోసం నూతన విద్యా విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, పవన్ తన వైఖరిని మార్చుకున్నారని చెప్పడం సదరు వ్యక్తుల అవగాహనా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శించారు. జనసేన పార్టీ ప్రతి భారతీయునికి భాషాపరమైన స్వేచ్ఛ, విద్యా ఎంపిక సూత్రానికి కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం...

-మొదటిపేజీ తరువాయి

అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీలకు అతీతంగా ఈ అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపింది. ఏ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అయినా సరే ప్రజల వద్దకు వెళ్లాలని కోరింది. ఇలా ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు మరింత దగ్గరవుతారని, ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు వినిపిస్తారని భావిస్తోంది. ఇక ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పితే 'ఉత్తమ లెజిస్లేచర్', అదే పార్లమెంట్లో అయితే 'ఉత్తమ పార్లమెంటేరియన్' తరహాలో అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సభలో సభ్యుల పనితీరు, వారి ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని అవార్డు అందజేయనుందని తెలుస్తోంది. కాగా, విజేతల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఎంపిక చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు అవార్డులు అందిస్తారని సమాచారం.

## 'కూటమి' వేధింపులు..
## గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు రాజీనామా



**గుంటూరు:** గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేశారు. కూటమి సర్కార్ తనను ఎంతగానో అవమానించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "రాజీనామా పత్రాన్ని కలెక్టర్‌కు పంపా. నా ప్రమేయం లేకుండా స్టాండింగ్ కమిటీ పెడుతున్నారు. నా ఛాంబర్‌కు కూడా తాళం వేశారు. నెలరోజుల క్రితం జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల కోసం టీడీపీ నేతలు మా కార్పొరేటర్లను కొనుగోలు చేశారు. కార్పొరేటర్ల ఇంటికెళ్లి బెదిరించారు" అని మనోహర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈ నెల 17 తేదిన స్టాండింగ్ కమిటి సమావేశం నిర్వహిస్తున్నామని అధికారులు నాకు సమాచారం ఇచ్చారు. స్టాండింగ్ కమిటికి నేనే ఛైర్మన్‌ను. స్టాండింగ్ కమిటీలో ఏం ప్రతిపాదనలు ఉండాలి. ఎక్కడ పెట్టాలి. ఎప్పుడు పెట్టాలి అనేది నేను నిర్ణయించాలి. కానీ నాకు తెలియకుండా. నా ప్రమేయం లేకుండా స్టాండింగ్ పెడుతున్నారు. నా ఛాంబర్‌కు తాళం వేశారు. నేను ఛాంబర్‌కు వెళ్తే అధికారులు డ్రామాలు ఆడుతున్నారు. "గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నాటినుంచి ఇంత దారుణమైన అవమానం ఏ మేయర్‌కు జరగలేదు. నాపై కూడా కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. వైఎస్ జగన్ దయవల్లే నేను మేయర్ అయ్యాను. పీవీకే కూరగాయలు మార్కెట్ పేరు మార్చితే చూస్తూ ఊరుకోం" అని మనోహర్ నాయుడు హెచ్చరించారు.

## నవనగరాల నిర్మాణాల పూజకు మోడీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు పోలవరం, రెండోవైపు అమరావతిని పరుగులు పెట్టించే పనిలో ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ సహకారంతో నిధులకు కొరత లేకుండా చూసుకుంటూ గతంలో చేసిన తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడుతోంది. ఇప్పటికే ఫైనలైజ్ అయిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసింది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించింది. ఇప్పుడు వివిధ దశల్లో ఆగిపోయిన నిర్మాణాలూ పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచింది. గతంలో వివిధ సంస్థలకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలించింది. వాటిని ఫైనలైజ్ చేసింది. అమరావతి నిర్మాణంలో భాగంగా సగంలో ఆగిపోయిన బిల్డింగ్స్‌ను పూర్తి చేస్తూనే కొత్త నిర్మాణ పనులు చేపట్టనుంది. అందులో భాగంగా నవ నగరాల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేయబోతోంది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించబోతోంది. ఆయన ఇచ్చే షెడ్యూల్ ఆధారంగా ముహూర్తం ఖరారు చేయనున్నారు. నవనగరాల శంకుస్థానకు ఏప్రిల్ 15 నుంచి 20 మధ్య ప్రధానమంత్రి రానున్నారు. ఇంకా షెడ్యూల్ ఫైనల్ కాలేదు. ఒకసారి పీఎవో నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనుంది. ఇప్పటికే ఈ విషయం గురించి చంద్రబాబు చూచాయిగా చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. క్యాపిటల్ సిటీలో నవ నగరాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం త్వరలోనే జరగనుంది. అయితే ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా నిర్వహించాని ఏపీ సర్కార్ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అయితే ఇందులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ.. ఏప్రిల్ 15 నుంచి 20 తేదీల మధ్య అమరావతికి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొదటిదశలో రాజధానిలో నిర్మాణాల కోసం, మౌలకి సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర సర్కార్ రూ.64,721 కోట్లు ఖర్చు చేయనుంది. ఇప్పటికే రూ.37,702 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసింది. అయితే ఈ నిర్మాణ పనులను మిషన్ మోడ్‌లో చేపట్టేలా ప్రణాళికలు రెడీ చేస్తోంది. మార్చి 17న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. అయితే ఈ సమావేశంలో వీటికి ఆమోదం లభించిన తర్వాత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అగ్రిమెంట్ లెటర్లు జారీ చేయనుంది. వర్క్ ఆర్డర్లు జారీ కాగానే ఏజెన్సీలు పనులు ప్రారంభించనున్నాయి. ఇదిలాఉండగా 2014లో చంద్రబాబు ఏపీకీ సీఎం అయినప్పుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ వాటి పనులు మధ్యలోనే

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# అర్ధరాత్రి వరకు ప్రభుత్వ వైద్యశాలలో కలెక్టర్

ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

తనిఖీ సమయంలో అందుబాటులో లేని సీనియర్ వైద్యులు

ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

4

# జిల్లాలో వైసీపీని నాశనం చేసిన బాలినేని

అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల కోట్ల

అవినీతి సామ్రాజ్యాన్ని సృష్టించాడు

ఏం వ్యాపారం చేసి కోట్లు సంపాదించావు

వైవీ సుబ్బారెడ్డి లేకపోతే జగన్‌కి నీవు బంధువు ఎలా అవుతావు

జగన్‌ను ఓడించే స్థాయి నీది కాదు

మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని పై

వైసీపీ ఒంగోలు సమన్వయకర్త చుండూరి రవి ఫైర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

ప్రకాశం జిల్లాలో వైసిపి పార్టీని నాశనం చేసింది బాలినేని శ్రీనివాసులు రెడ్డి అని ఒంగోలు అసెంబ్లీ వైసీపీ సమన్వయకర్త చుండూరి రవిబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసిపి జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ సీఎం వైఎస్ జగన్‌పై బాలినేని శ్రీనివాసులురెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. కాకినాడ సభలో మాజీమంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి తిరుమల వెంకటేశ్వరస్వామి సాక్షిగా చెబుతున్నానని అబద్దాలు మాట్లాడటం చూస్తుంటే అతనికి దేవుడు మీద భక్తి లేదని, పూర్తిగా అర్ధమవుతుందన్నారు. తన స్థాయి ఏమిటో తెలుసుకోకుండా వైయస్ జగన్ ఎలా గెలుస్తాడో చూస్తానని బాలినేని అనటం నవ్వు తెప్పిస్తుందన్నారు. కలిసి తిరిగిన వ్యక్తి గురించి మాట్లాడటం ఎందుకని, మొహమాటం కొద్ది ఊరుకుంటుంటే వైయస్సార్ గురించి, వైయస్ జగన్ గురించి రోజు రోజుకి బాలినేని నోటికి వచ్చినట్టు మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. వైవీ సుబ్బారెడ్డి లేకుండా వైయస్సార్ ఆయనకు బంధువు ఎలా అయ్యాడో బాలినేని చెప్పాలి అన్నారు. చెల్లిని ఇచ్చిన పాపానికి వైవీ సుబ్బారెడ్డి తన కుటుంబానికి వచ్చిన అవకాశాలను కూడా వదులుకొని బాలినేనికి ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంత ప్రయత్నించారో మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. మాగుంట కుటుంబాన్ని, జిల్లా నాయకులను ఒప్పించి బాలినేనికి టిక్కెట్ ఇప్పిస్తే బాలినేని త్యాగాలు చేశానని చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రి పదవిని త్యాగం చేశానని చెప్పుకోవడం ఒట్టిదేనన్నారు. బాలినేని సొంత ఊరు కొణిజేడులో ఆస్తి ఒక్క ఎకరా కూడా అమ్మలేదన్నారు. క్యాసినోలకు వెళ్తానని,**జిల్లాలో వైసీపీని నాశనం చేసిన బాలినేని** పేకాట ఆడతానని చెప్తూ రష్యాకు స్పెషల్ ఫ్లైట్లో, గోవా, శ్రీలంకలలో ఆయన ఆడిన పేకాటకు ఆయన తండ్రి సంపాదించిన ఆస్తులలో ఒక రూపాయి కూడా తాకలేదన్నారు. ఆర్య వైశ్యుల, బ్రాహ్మణుల ఆస్తుల జోలికి వెళ్లి వాళ్ల శాపాలు తగలటం వల్లే బాలినేనికి నేడు ఈ పరిస్థితి దాపురించింది అన్నారు. ఒంగోలు భూ ఆక్రమణలపై సిట్ వేస్తే ఎస్పీని మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది బాలినేని కాదా అని ప్రశ్నించారు. అవినీతి సొమ్ము బయటపడుతుందని భయంతోనే బాలినేని పార్టీ మారారని గుర్తు చేశారు. అధికారం ఉంటే పెత్తనం చెల్లాయించటం, లేకుంటే ఒంగోలు నుండి పలాయినం చిత్తగించటం బాలినేని నైజం అని విమర్శించారు. వైసిపి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ మాదాసి వెంకయ్య, వైసిపి నాయకులు లంకపోతు అంజిరెడ్డి, బీసీ సంఘం నాయకులు బొట్ల సుబ్బారావు, రమణమ్మ, వైసిపి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# బాలినేని ఎదుగుదలను ఓర్వలేక పోతున్నారు

వైసీపీలో బాలినేనికి జరిగిన అన్యాయం నాయకులు అందరికీ తెలుసు

కూటమి ప్రభుత్వ అంతర్గత విషయాలు మీకెందుకు

వ్యక్తిగత దూషణలకు దిగితే మీ బండారాలు బయట పెడతాం

బాలినేని విమర్శించే స్థాయి మీది కాదు

మీడియా సమావేశంలో జనసేన పార్టీ కార్పొరేటర్ల ధ్వజం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

జనసేన పార్టీలో బాలినేని శ్రీనివాసులురెడ్డి ఎదుగుతున్న స్పీడును చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు బాలినేని పై విమర్శలు చేస్తున్నారని జనసేన పార్టీ కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. ఒంగోలులోని బాలినేని నివాసంలో శనివారం సాయంత్రం జనసేన పార్టీ కార్పొరేటర్లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలినేని, వైవి సుబ్బారెడ్డిల బంధుత్వం రాష్ట్రం మొత్తం తెలుసన్నారు. రాజకీయ విమర్శలలోకి కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారని ధ్వజమెత్తారు. జనసేన పార్టీలో మాజీ మంత్రి బాలినేనికి తగిన గౌరవం ఉండబట్టే వేదిక పై కూర్చొనివ్వటమే కాకుండా మాట్లాడేందుకు కూడా అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. వైసీపీలో బాలినేనికి జరిగిన అవమానం ప్రస్తుతం వైసీపీలో ఉన్న నాయకులు అందరికీ తెలుసునన్నారు. మేయర్ మార్పు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది తప్ప, వైసిపి కాదన్నారు. మేము బాలినేని అనుచరులమే తప్ప, వైసీపీకి కాదన్నారు. బాలినేని పై వ్యక్తిగత దూషణలకు దిగితే, వైసిపి అక్రమాల గుట్టు రట్టు చేస్తామని హెచ్చరించారు. ఒంగోలు వైసిపి ఇన్చార్జి చుండూరి రవిబాబు టిడిపి కోవర్ట్ అన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు గెలిచిన వెంటనే ఇంటికి వెళ్లి బొకే ఇచ్చిన ఘనత చుండూరి రవి బాబుకు దక్కుతుందన్నారు. బాలినేని దయతో జడ్పీటిసిగా గెలిచిన రవిబాబు సతీమణి ఒంగోలు మండలానికి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కొత్తపట్నం మండలంలో బాలినేని దయా దాక్షిణ్యాలతో ఎంపీపీగా, ఎంపీటీసీగా గెలిచిన అంజిరెడ్డి అవినీతి భాగోతం అంతా తమకు తెలుసన్నారు. ఒంగోలులో వైసీపీ నాయకుల భూ అక్రమాల చిట్టా అంతా తమ వద్ద ఉందన్నారు. బాలినేని లేకపోతే ప్రస్తుతం వైసీపీలో ఉన్న నాయకులకు రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. ఒంగోలులో పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో బాలినేని ఎంత మానసిక వత్తిడి పడ్డారో ప్రస్తుత వైసిపి నాయకులు అందరికీ తెలుసు అన్నారు. అయినా బాలినేని పై వ్యక్తిగత విమర్శలు చేయటం సిగ్గుచేటన్నారు. మీడియా సమావేశంలో ఒంగోలు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, జనసేన పార్టీ నాయకులు గంటా రామానాయుడు, ఈదర సురేష్ బాబు, నాగరాజు, బొమ్మినేని మురళి, శ్రీలత, తదితర జనసేన పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ప్రజలు బాధ్యత వహించాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా ప్రజలందరూ తమ వంతు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు జీరో వేస్ట్ మార్కెట్ల ఆవిష్కరణ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. ‘ స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ‘ కార్యక్రమంలో ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛత దివస్ లో భాగంగా ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే డి.జనార్ధన రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆమె పాల్గొన్నారు. తొలుత దక్షిణ బైపాస్ రోడ్డులోని జిల్లా ట్రెజరీ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి వెంట మొక్కలను వీరు నాటారు. అనంతరం పి.టి.సి. రోడ్డులోని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏ.బి.సి. సెంటర్ ప్రాంగణంలో వ్యర్థాలతో ఆకర్షణయంగా రూపొందించిన పార్కును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆ ప్రాంగణం మొత్తాన్ని వీరు కలియతిరిగి ఆసక్తిగా పరిశీలించారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ చేస్తున్న విధానాన్ని వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. చివరగా కొత్త కూరగాయల మార్కెట్లో మెప్మా మహిళలకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి బట్టతో, జ్యూట్‌తో చేసిన సంచుల వినియోగాన్ని పెంచేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఇతర వ్యర్థాలను కూడా సుందరీకరణ దిశగా వినియోగించుకునేలా దృష్టి సారించినట్లు తెలిపారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని అన్ని మార్కెట్లలోనూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి జీరో వేస్ట్ మార్కెట్లుగా వాటిని

4



# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితం కావాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్

డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి




(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 15)

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితమైందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం ఉదయం కొండపి నియోజకవర్గం, కొండపి మండల కేంద్రంలో ‘స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్’లో భాగంగా ‘సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం-పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి’ అనే థీమ్‌తో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ దివస్ ర్యాలీ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ స్వర్ణాంధ్ర -2047 పై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖామంత్రి పల్లె సీమను అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి గ్రామా సభలు నిర్వహించి పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితమైందన్నారు. నేడు కూటమి పాలనలో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో గ్రామాల్లో చెత్తాచెదారం, వ్యర్ధ పదార్థాలు దర్శనమిచ్చేవని, నేడు పంచాయతీల ద్వారా గ్రామాల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ పంచాయతీలో సుమారు 60 లక్షల రూపాయలకు పైబడి సిమెంటు రోడ్లు నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో నెలలో ప్రతి మూడో శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు స్వచ్ఛందంగా పరిసరాలు శుభ్రపరుచుకోవడం జరుగుచున్నదని, అలాగే ప్రజలు మన ఇల్లు, మన వీధి, మన గ్రామం అన్నట్టు పరిసరాలు శుభ్ర పరుచుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ ని నిషేదిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం అనే నినాదాన్ని ప్రజలంతా పాటించాలని, క్లీన్ కొండపి లక్ష్యంతో కొండపి ప్రజలు (తరువాయి 4లో...)

# అర్ధరాత్రి వరకు ప్రభుత్వ వైద్యశాలలో కలెక్టర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

అది... జిల్లా కేంద్రమైన ఒంగోలులోని ప్రధానమైన ప్రభుత్వ ఆసుపత్రి. శనివారం రాత్రి సుమారు 10.30 గంటలకు ఒక కారు ఆసుపత్రిలోకి వచ్చింది. కారు దిగిన ఒక మహిళ నేరుగా క్యాజువాలిటి వార్డులోకి వెళ్లారు. చికిత్స పొందటానికి కాదు.... అక్కడ ఉన్న వారికి చికిత్స అందుతున్న తీరును పరిశీలించడానికి వెళ్లిన ఆ మహిళను చూసిన సిబ్బంది ఆశ్చర్యపోయారు ! కారణం వచ్చింది సాధారణ మహిళ కాదు !.. జిల్లా కలెక్టర్ !!. ఔను.... ఒంగోలు జి.జి.హెచ్. (రిమ్స్)లో వైద్య సేవలు అందుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించడం కోసం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఈ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీతో పాటు గైనిక్ వార్డు, రేడియాలజీ సెక్షన్లను కలెక్టర్ పరిశీలించారు. క్యాజువాలిటీ వార్డులో వాస్తవంగా విధులు నిర్వహించాల్సిన సీనియర్ వైద్యులు ఆ



సమయంలో లేకపోవడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు వైద్య సేవలు అందుతున్న తీరును, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎక్స్‌రే, సిటీ, ఎంఆర్ఐ స్కాన్ కోసం వచ్చిన వారికి ఎప్పుడు చేస్తున్నారు, ఎప్పుడు రిపోర్టులు ఇస్తున్నారు, తదితర వివరాలను కూడా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. స్కానింగ్ చేయడంలో రోగులను ఇబ్బంది పెట్టేలా జాప్యం చేస్తే సహించబోనని ఆమె హెచ్చరించారు. సుమారు 11.45 గంటల వరకు ఆసుపత్రిలో గడిపిన కలెక్టర్ పలువురు రోగులతోనూ, వారి బంధువులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. పారిశుధ్యం సరిగా లేదని పలువురు చెప్పగా కలెక్టర్ కూడా స్వయంగా చూశారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్యులను, సిబ్బందిని హెచ్చరించారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ప్రజలు బాధ్యత వహించాలి







తీర్చి దిద్దడంపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. కూరగాయల వ్యర్థాలను కూడా కంపోస్టుగా మారుస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో మహిళలు, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలోని వారు చురుకైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ పరిశుభ్రమైన ఒంగోలు ఆవిష్కరణ లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు నగరంలో గ్రీనరీ పెంచుతున్నామని, ప్లాంటేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. తద్వారా ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ పై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ బ్యాగుల విక్రయాలపై భారీగా జరిమానాలు విధిస్తామన్నారు. మేయర్ సుజాత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చట్టం ఉన్నదని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. క్లీన్ అండ్ గ్రీన్ పర్యావరణం కోసం ప్రతినెలా ప్రత్యేక ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వీటిపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలని మేయర్ సూచించారు. కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలను వివరించారు. చికెన్, మటన్ కోసం దుకాణాలకు వచ్చే ప్రజలు ప్లాస్టిక్ కవర్లు కాకుండా ప్రత్యేకంగా స్టీల్ బాక్సులు తెచ్చుకుంటే వారికి కేజీ ధరలో ఐదు రూపాయలు చొప్పున తగ్గిస్తామని దుకాణదారులు ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. పర్యావరణాన్ని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడము కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరంపై డిగ్రీ చదువుతున్న శ్రావ్య అనే విద్యార్థి చెప్పిన మాటలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను ఈ దిశగా ఆలోచింపచేసాయి. అనంతరం మెప్మా మహిళలకు, మార్కెట్లో సరుకులు కొనుగోలు కోసం వచ్చిన ప్రజలకు జ్యూట్ , బట్టతో చేసిన బ్యాగులను వీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మెప్మా పి.డి శ్రీహరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితం కావాలి






**రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం** స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రతినెలా ఒకటవ తేదీ పింఛన్లు ఇస్తున్నామని, గత వైసీపీ పాలనలో ఒక్క నెల పింఛన్ తీసుకోకపోతే ఆ తర్వాత నెల నుంచి వారికి పింఛన్ కట్ అయ్యేదని, నేడు కూటమి పాలనలో రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా సరే మూడోనెల అన్ని కలిపి ఇస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో 2029 నాటికి "అందరికీ గృహనిర్మాణం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీ లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్దిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందని, గృహ నిర్మాణ లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హౌసింగ్ పెండింగ్ బిల్లులు పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు చెల్లిస్తున్నామని మంత్రి అన్నారు. జాలపాలెం రోడ్డులో డంప్ చేసిన చెత్తను పరిశీలించి మంత్రి స్వయంగా ప్రోక్లైనర్ నడిపి చెత్తను ట్రాక్టర్ లో లోడ్ చేసారు. ఈ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకట నాయుడు, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస ప్రసాద్, తహసీల్దార్ మురళీ, ఎంపిడిఓ రామాంజనేయులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రేడింగ్ సరిగా ఉండాలి




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 15)

శనివారం పొగాకు బోర్డు తేలిక నెలల ప్రాంతీయ అధికారి ఎమ్ లక్ష్మణరావు ఒకటవ వేలం కేంద్రంని సందర్శించి వేలం ప్రక్రియని పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ అమ్మకములు ప్రారంభ దశలో ఉన్నందున వేలంలో అమ్ముడుపోయే గ్రేడ్ లను మాత్రమే వేలానికి తీసుకొని రావాలని, ఎవరు కూడాలో గ్రేడ్‌లు కానీ, హీట్, సాఫ్ట్ డ్యామేజ్ ఉన్న బేళ్లు తీసుకొని రావిద్దన్నారు. గ్రేడ్‌ల వారీగా మార్కెట్ ఉన్నందున గ్రేడ్‌లు సరిగా చేసుకొని గ్రేడ్‌ల వారీగా బేళ్ళు తీసుకొని రావాలని సూచించారు. వ్యాపారవేత్తలతో మాట్లాడుతూ వ్యాపారస్తులు క్రమశిక్షణతో కొనుగోలు జరిపించి, మంచి గిట్టుబాటు ద్వారా కల్పించేలాగ చూడాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వేలం ప్రక్రియ సజావుగా సాగడానికి తగు సూచనలు చేసినట్టు వేలం నిర్వహణాధికారి ఎం కిరణ్ తెలిపారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 15)

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష రాయడానికి అవసరమైన పరీక్ష ప్యాడ్, పెన్నులు, స్కేల్ మొదలైన పరీక్ష సామాగ్రిని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మొర్రి పిచ్చయ్య(ఇదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులు )తన సొంత నిధులు వెచ్చించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మమ్మకు శనివారం అందజేశారు. వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మొర్రి పిచ్చయ్య హిందీ ఉపాధ్యాయులుగా ఇదే పాఠశాలలో పనిచేస్తూ ప్రతి ఏడాది ఈ పాఠశాలకు సహకరిస్తున్నారని తెలిపారు. మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ పదో తరగతి పరీక్షలు బాగా రాసి అత్యధిక మార్కులు తీసుకొచ్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని పిచ్చయ్యను అభినందించారు.

# జిల్లా జైలు ఒంగోలులో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్, ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని జిల్లా జైలు, ఒంగోలు నందు నిర్వహించారు. మొదటగా సిబ్బంది అందరిచే పర్యవేక్షణ అధికారి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. జైలు ఆవరణలో శుభ్రం చేయటం, టాయిలెట్లను శుభ్రపరచడం, తడి, పొడి చెత్తలను వేరు చేయడానికి స్పష్టంగా గుర్తించబడిన డబ్బాలను ఏర్పాటు చేయటం, జైలు ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించటం, జైలులోని ఖైదీలకు , సందర్శకులకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించటం, పచ్చదనం కోసం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను చేయటం జరిగింది. అలాగే ప్రజలకు అవగాహన కల్పించేందుకు "స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ నిర్వహించి విజయవంతంగా అమలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కారాగారం, ఒంగోలు పర్యావేక్షణాధికారి వరుణా రెడ్డి ఆధ్వర్యములో నోడల్ అధికారిగా జిల్లా సబ్ జైళ్ల అధికారి, ఒంగోలు మహమ్మద్ ఇర్ఫాన్, డిప్యూటీ జైలర్ వీర వసంతరావు, జిల్లా జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంకొండ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 15)

మండలంలోని బెల్లంకొండ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు ఝాన్సీ ప్రియ ఫార్మసీ విభాగంలో రఫ్ఫెల్స్ యూనివర్సిటీ, రాజస్థాన్ నుండి డాక్టరేట్ సాధించినందుకు గాను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్స్ బెల్లంకొండ విజయలక్ష్మిలు ఘన సత్కారం చేశారు. ఝాన్సీ ప్రియ ఫార్మసీ విభాగంలో " ఫార్ములేషన్ అండ్ ఎవెల్యూయేషన్ ఆఫ్ నానో సస్పెన్షన్స్ ఫర్ అన్హాన్సింగ్ ది బయో అవైలబిలిటీ ఆఫ్ పూర్లి సాలిబుల్ డ్రగ్స్" థీసిస్ సబ్మిట్ చేసినందుకు గాను రఫ్ఫెల్స్ యూనివర్సిటీ, రాజస్థాన్ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దుల శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించండి

### పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించండి
### మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 15)

పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే తమ సిబ్బంది ద్వారా ప్రజల వద్దకు పంపించి ఇంటి పన్నులు, నీటి కులాయి పన్నులు వసూళ్లు చేస్తున్నామని చెప్పారు. ఇంటి పన్ను వసూలు, నీటి పన్ను వసూలు చెల్లించకుండా ఉంటే మన బాపట్ల అభివృద్ధిని బాపట్ల ప్రజలే అడ్డుకున్న వారు అవుతారని నూటికి నూరు శాతం పన్ను చెల్లించి రాష్ట్రస్థాయిలో బాపట్ల పురపాలక సంఘాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడంతో పాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఇంటి పన్ను వసూళ్లతో ముడిపడి ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను బాపట్ల తెచ్చుకునే విధంగా బాపట్ల ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆర్థికవంతులు, విద్యావంతులు, వివిధ రకాలుగా ఉన్న పారిశ్రామిక వ్యక్తులు, వ్యాపారస్తులు, ప్రజలందరూ ఇంటి పన్ను చెల్లించి బాపట్ల అభివృద్ధికి దోహదపడాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి కోరారు. పట్టణ అభివృద్ధి ప్రజల పైనే ఆధారపడి ఉందని ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధికి శ్రీకారం చుడతామని ఆయన పిలుపునిచ్చారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు 15.03.2025 స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహకారంతో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి,ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి గ్రంథాలయంలోని అన్ని విభాగాలలోని బూజులు దులిపి, ర్యాక్స్‌లోని పుస్తకాలు దుమ్ము దులిపి వరుస క్రమంలో మార్చుకోవటం, గ్రంథాలయం లోపల, బయట చుట్టూ పరిసరాలు, టాయిలెట్స్ పరిసరాలు శుభ్రం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, యస్.అనిల్ బాబు, పి దయామణి, లక్ష్మి పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

ఒంగోలు నియోజకవర్గంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు. ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్ధిక సహాయ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య సాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్ధిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజురుచేయడం జరుగుతోందని, అందులో భాగముగా ఈ రోజు నియోజకవర్గంలో 32 మందికి 52 లక్షల 38 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు మదన్,మంత్రి శ్రీనివాసరావు,పప్పు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం అని అందరు గుర్తించాలి

### సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతిఒక్కరూ అరికట్టాలి
### స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ వినుకొండ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 15)

రాష్ట్రంలో ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోవాలని, 120 మైక్రాన్ల కంటే పలచని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. భారతదేశ చరిత్రలోనే చెత్తమీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వ, చెత్త ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయిన జగన్ 123 మున్సిపాల్టీలో 85లక్షల టన్నుల చెత్తను వదిలేసి పోయారని ధ్వజమెత్తారు. ఈ అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త మొత్తాన్ని శుభ్రం చేయడం, వ్యర్థాల నుంచి సంపదసృష్టించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. శనివారం ఈ మేరకు వినుకొండ పట్టణంలోని 27వ వార్డు హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ వినుకొండ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ చెత్తకుప్పలు పేరుకుంటే అపరిశుభ్రత, బాక్టీరియా పెరిగి ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యమైతేనే స్వచ్ఛతా కార్యక్రమాలు విజయవంతమవుతాయని గుర్తించాలని కోరారు. వైకాపా ప్రభుత్వంలో పన్నులపై ఉన్న శ్రద్ధ పరిశుభ్రపై లేక పోయిందన్నారు. అందరు కలసి క్లీన్ ఆంధ్రా-గ్రీన్ ఆంధ్రాగా తీర్చిదిద్దాలని 120మైక్రాన్లకంటే తక్కువ పలచని ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వాడకూడదని తీర్మానించుకోవాలని కోరారు. మట్టిలో కలిసిపోయే బయో డీగ్రేడబుల్ మెటీరియల్ మాత్రమే వాడాలని, వ్యాపారులు కూడా అలాంటి ఉత్పత్తులే అమ్మాలి అని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంగా చెత్త పన్ను తీసి వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం ఆపాలి
## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 15)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్" స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ " కార్యక్రమంలో మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఒకసారి వాడి పడేసే ఈ ప్లాస్టిక్ వాడరాదని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం వలన అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. దీనిపై అవగాహన చేయాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం కూడా అడుగులు వెస్తుందని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లీ కర్జున, నాయకులు మాలపాటి వెంకట్ రెడ్డి ,కౌన్సార్ నాలి కొండయ్య యాదవ్, బీజేపీ నాయకులు కృష్ణా రావు, పట్టణ పార్టీఅధ్యక్షులు మౌలాలి, కొప్పుల శ్రీను, మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌తో పాటు
కలిసిన సుంకేసుల గ్రామస్తులు
గెజిట్ నోటిఫికేషన్‌లో ఉన్న జాబితా ప్రకారం
వరుస క్రమంలో పరిహారం అందజేయాలి
గెజిట్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి ప్యాకేజీ మంజూరు చేయాలి
ముంపు గ్రామాల పునరావాస కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
8 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ప్యాకేజీ ఇవ్వాలి
అర్హత ఉండి సర్వేలో మిస్సింగ్ అయిన ఫ్యామిలీలను గెజిట్'లో చేర్చాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, నష్టపరిహారం తదితర విషయాల్లో పార్టీలకతీతంగా పక్షపాత ధోరణితో కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత వరుస క్రమంలో ఇవ్వాలని కోరుతున్నట్లు సుంకేసుల గ్రామస్తులు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ద్వారా సుంకేసుల గ్రామ సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ ,నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను శనివారం కోరారు. వారిలో ఎమ్మెల్యే వెంట వైసీపీ మండల పార్టీ కన్వీనర్ పాలిలిరెడ్డి కృష్ణారెడ్డి,ఉప సర్పంచ్ భర్త కోటకొండ కోటేశ్వరరావు, వార్డ్ నెంబర్ మల్ల పెద్దగాలిం,మాజీ సర్పంచి మోటకట్ల అక్కిరెడ్డి,నాయకులు ఆవుల నాగిరెడ్డి, ఏరువ సహదేవుడు,సానికొమ్ము పుల్లారెడ్డి,ఆవుల శ్రీనివాసరెడ్డి,గుర్రం ముత్యాలయ్య,రేల రమణారెడ్డి, భోగెం రామకృష్ణుడు,తంగిరాల ఆవులయ్య,భూతపాటి రామయ్య, మండ్లా రామయ్య, గుర్రం నడిపి అల్లూరయ్య,చిన్న మస్తాన్,నాసర్ రెడ్డి,అంజి నరసింహులు,తదితరులు ఉన్నారు.





## ఆదాలను సత్కరించిన ముస్లిం మైనారిటీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)

పవిత్ర రంజాన్ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని వైసీపీ చెందిన పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సత్కరించి , ముందస్తు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం నెల్లూరులోని ఆదాల క్యాంప్ కార్యాలయంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఏసునాయుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ డివిజన్ చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా తదితరుల ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నాయకులు మాజీ ఎంపీ ఆదాలను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నెల్లూరు విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని సత్కరించి ముందస్తు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మద్, అఫ్జల్, బషీరా, అహ్మద్ భాషా, సుభాని, జిలాన్, మున్నా, రెహమాన్, హాఫీజ్, షేక్ అల్లాబక్షు, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వీరేపల్లి మోడల్ స్కూల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 15)

వీరేపల్లి మోడల్ స్కూల్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో విద్యార్థులను చేర్చుకునేందుకు 24-02-2025 నుండి 31-03-2025 వరకు ఆన్లైన్ లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపీఎంఎస్. ఏపీ.జీవోవి.ఇన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేయగోరు విద్యార్థులు ఓసి,బిసి విద్యార్థులు01-9-2013 నుండి 31-08-2015 మధ్య ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2011నుండి31-08-2015 మధ్య జన్మించిన వారై ఉండి ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదో తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలన్నారు. ప్రవేశంకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు 5వ తరగతి స్థాయిలో 20-04-2025 ఆదివారం ఉదయం10-00 గంటల నుండి 12-00 వరకు ప్రవేశపరీక్ష ఆదర్శ పాఠశాల వీరేపల్లి నందు నిర్వహించబడుతుందన్నారు. ఉలవపాడు మండలంలోని విద్యార్థినీ, విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు తెలిపారు.

## ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివస్

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 15)



మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ప్రతి నెల మూడవ శనివారం



నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌లో భాగంగా శాఖా గ్రంథాలయం - ఉలవపాడు నందు పరిసరాలు శుభ్రపరిచి, పుస్తకాలను వరుస క్రమంలో అమర్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కార్పొరేట్ విద్యకు ధీటుగా విద్య



**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**





**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 15)**

వసతి గృహాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి కార్పొరేట్ విద్యకు ధీటుగా విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. కొండపి జరుగుమల్లి మండలం కామేపల్లిలో రూ. 1. 94 కోట్లతో నిర్మించనున్న బాలికల వసతి గృహానికి శనివారం ఉదయం మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణతో కలసి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి, శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కామేపల్లి జడ్పీ హై స్కూల్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలన్న లక్ష్యంతో ఈ పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన కామేపల్లి జడ్పీ హై స్కూల్ బాలికల వసతి గృహానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల పాలనలోనే ఈ హాస్టల్ మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల కోసం, విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తూ అనేక సంస్కరణలు తీసుకు రావడం జరిగిందన్నారు. మన రాష్ట్ర విద్యా విధానం దేశానికే ఆదర్శంగా నిలవాలన్న లక్ష్యంతో రాష్ట్ర విద్యా శాఖామంత్రి శ్రీ నారా లోకేష్ కష్టపడుతున్నారని మంత్రి తెలిపారు. వసతి గృహాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. రూ. 140 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, ప్రకాశం జిల్లాలో 38 వసతి గృహాలలో వసతుల కల్పనకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. వసతి గృహాలలో చదువుతూ 10వ తరగతిలో 550 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థులకు ఐఐటి, నీట్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుచున్నదని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ప్రతి పేద కుటుంబం సాధికారత సాధించాలన్నారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఒక లక్షా 80 వేలు ఇచ్చేదని, చాలామంది పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు నిర్మించుకోలేక పోవడం జరిగిందని, గృహ నిర్మాణ లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీ లబ్ధిదారులకు రూ. 50వేలు, ఎస్టీ లబ్ధిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందని, గృహ నిర్మాణ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇళ్లు పూర్తి చేసుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కామేపల్లి గ్రామంలో ఒక కోటి 94 లక్షలతో బాలికల వసతి గృహానికి ఈ రోజు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ పాటశాలలో అనేక మంది విద్య ను అభ్యసించి నేడు మంచి పొజిషన్‌లో ఉన్నారన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల కాలంలోనే ఈ గ్రామంలో సుమారు 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ నియోజక వర్గం చాల వెనుకబడిన నియోజక వర్గం అని, ఈ ప్రాంతంలో సాగునీరు, తాగు నీరు ప్రాజెక్టు లను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# పిన్నెల్లి అనుచరులే భూ కబ్జాదారులు

## బోగస్ పాసు పుస్తకాలతో వందల కోట్ల కుంభకోణం

## కులాలను రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తే తాటతీస్తాం

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 15)**

మాచర్ల నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో పిన్నెల్లి కుటుంబం, ఆయన అనుచరులు వేల ఎకరాలను కబ్జా చేశారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో ఆయన మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచక పాలనలో ఎందరో ఆస్తులను, విలువైన భూములను ప్రజలు కోల్పోయ్యారని, వాటిపై సమగ్ర విచారణ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బలవంతంగా ప్రజలను బెదిరించి మరి ఆస్తులను రాయించుకున్నారన్నారు. రెవిన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసి. నకిలీ పాసు పుస్తకాలను సృష్టించి, వందల కోట్లు రుణాలను తీసుకుని బ్యాంకులను, రైతులను లూటీ చేశారని ఆగ్రహవం వ్యక్తం చేశారు. వీటిన్నింటిపై సమగ్ర విచారణ జరిపి. కబ్జాకోరులను జైలుకు పంపి, రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

**డ్వాక్రా సంఘాల్లో కుంభకోణాలు వెలికితీస్తాం**

మాచర్ల నియోజకవర్గం వ్యాప్తంగా డ్వాక్రా సంఘాల్లోని మహిళలను మోసం చేసి. వారికి తెలియకుండా బ్యాంకు నుంచి పొదుపు డబ్బులు కాజేసిన యానిమేటర్లపై, వారి వెనకున్న వైసీపీ నేతలపై కేసులు నమోదు చేసి, విచారణ జరుపుతామని ఎమ్మెల్యే జూలకంటి హామీ ఇచ్చారు. గడిచిన ఐదేళ్లల్లో నియోజకవర్గ పరిధిలో డ్వాక్రా సంఘాల్లో జరిగిన అవినీతిపై అనేక ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, వీటిపై శాఖపరమైన విచారణ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మోసపోయిన డ్వాక్రా మహిళలకు కచ్చితంగా న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**కులాలను రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తే తాటతీస్తాం**

కులాలను రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తే తాటతీస్తామని ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు. కులాలు, మతాల మధ్య చిచ్చు రాజేసి రాజకీయంగా లబ్ధిపొందేవారిని ఉపేక్షించమని చెప్పారు. 2024 ఎన్నికల్లో కూడా మతాలను రెచ్చగొట్టి. పిన్నెల్లి బ్రదర్స్ నీచరాజకీయాలు చేశారని గుర్తు చేశారు. తాజా మాచర్ల పట్టణంలో రెండు కులాల మధ్య జరిగిన గొడవను, రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూడటం దురదృష్టకరమన్నారు.

**నిజాయితీపరుల కోసమే ప్రజాదర్బార్**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు. వెల్దుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో ప్రజా సమస్యలపై ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కీలక వ్యాఖ్యలు చేశారు. గడిచిన ఐదేళ్లల్లో యథేచ్ఛగా భూ కబ్జాలు చేసి. చట్టాలను ఉల్లంగించి నిబంధనలకు తూట్లు పొడిచిన ఏ ఒక్కరిని వదిలిపెట్టమని ఆయన తేల్చిచెప్పాడు. తాను నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు కబ్జాకోరులు రావద్దని, బాధితల కోసమే ఈ ప్రజాదర్బార్ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గంలోని ప్రజాసమస్యలను పరిష్కారించడం, అధికారులకు ప్రజల పట్ల బాధ్యత పెంచడమే ప్రజాదర్బార్ లక్ష్యమని ఆయన చెప్పారు. మంచి పాలన అందించే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాదర్బార్ ను నిర్వహిస్తుంది చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అక్రమంగా ఆస్తులు రాయించుకోవడం వంటి వాటిపై ప్రజా వినతులను స్వీకరించి, విచారణ అనంతరం బాధితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**ప్రజాదర్బార్ కు 50 వినతులు**

వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి నిర్వహించిన ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి 50 కు పైగా వినతులు అందాయి. రెవిన్యూ, భూ కబ్జాలు, పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి అనేక సమస్యలపై ప్రజలు తమ అర్జీల ద్వారా ఎమ్మెల్యే కు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటిని తక్షణమే విచారించి తగిన న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలోనే బీసీలకు పెద్ద పీట

## పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)**

ఏ రాజకీయ పార్టీలో లేని అవకాశం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నుండి యువ నాయకుడు నారా లోకేష్ వరకు బడుగు, బలహీన వర్గాలకు అత్యంత అవకాశం కల్పిస్తున్నారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసన మండల సభ్యులు బీద. రవిచంద్ర అన్నారు. శాసనమండలి ఎన్నికైన తరువాత తొలిసారిగా పట్టణంలోని ప్రధాన తెలుగుదేశం కార్యాలయం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జరిగిన శాసనమండలి మూడు స్థానాల్లో కూడా రెండు బీసీలకు, ఒకటి ఎస్సి కి కేటాయించడం పట్ల తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో దీన్ని బట్టి అర్థమవుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్సిపి బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేసింది ఆయన అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ కమిషన్, ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ ఉద్యోగస్తులకు ప్రమోషన్ లు, స్పీకర్గా ఉన్నతమైన పదవులు ఇచ్చి గౌరవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ గతంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోయినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్నప్పటికీ చెప్పిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తుంటే వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిత్యం సోషల్ మీడియా ద్వారా దుమ్మెత్తి పోస్తుందనిఅది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అటువంటి ప్రచారాన్ని మానుకోవాలని వైఎస్ఆర్సిపి నేతలకు హితవు పలికారు. తనకు రెండవసారి శాసనమండలి సభ్యుడిగా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, పార్టీ నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చేజెర్ల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తొలిసారి పార్టీ కార్యాలయంలోకి అడుగుపెట్టిన రవిచంద్రకు కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున బాలసంచా కాల్చారు. నిలువెత్తున పూలమాలలు వేసి ఆయన సత్కరించారు. అనంతరం నాయకులు స్నేహితులు ఆయనకు ఒకేలు ఇచ్చి శాలువాలకు పోటీపడ్డారు.

# ఊర చెరువును శాశ్వత మంచినీటి చెరువుగా మార్చాలి

## సిపిఎం డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)**

ఒంగోలు నగరానికి నడిబొడ్డున ఉన్న ఊర చెరువులో ఏడు ఎకరాల భూమిలో శాశ్వత మంచినీటి చెరువుగా మార్చాలని సిపిఎం డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో నగరపాలక సంస్థ డంపింగ్ యార్డ్ ఉంది వెంటనే చెత్తను తొలగించాలి. చెట్లను తీసివేసి శాశ్వత మంచినీటి చెరువుగా మార్చి నగరంలో భూగర్భ జలాలను అడుగంటకుండా కాపాడావలసిందిగా సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

**స్థానిక సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర**

ఊర రచెరువు రోడ్డు నాగేంద్ర నగర్ ,వంటవారు కాలనీ,సమైక్యత నగర్ మంగళ పాలెం,,, కోటవీధి, బండ్లమెట్ట,, తదితర ప్రాంతాలలో ప్రజా సమస్యలను పరిశీలించడం జరిగింది. కూరగాయల మార్కెట్లో చిరు వ్యాపారులకు శాశ్వతంగా వ్యాపారాలు చేసుకోవడానికి మార్కెట్ లోపల షెడ్లుఏర్పాటు చేయాలని అన్నారు.. ఫిష్ మార్కెట్‌ని కూడా సందర్శించడం జరిగింది. షాదీఖానా పక్కన పెద్ద డ్రైనేజీ అనేక సంవత్సరాలలుగా ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి దుర్వాసన వస్తున్నది. తక్షణమే ఈ మురు మురుగును తొలగించి శుభ్రం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. స్థానికులు నాగేంద్ర నగర్‌లో మంచినీళ్లు సక్రమంగా ఇవ్వడం లేదు కేవలం అరగంట మాత్రమే ఇచ్చి ఆపేస్తున్నారు.. నీళ్లు తాగడానికి సరిపోకపేదలు ఇబ్బంది పడుతున్నారు.. ఆ పక్కనే ఉన్న పివిఆర్ బాయ్స్ హై స్కూల్ దగ్గర్లో ఉన్న రజకులవారి పంటలో మురుగు చెత్త డంపింగ్ యార్డ్ గా మారింది ...వాటన్నిటిని తొలగించాలన్నారు. ఇళ్ల స్థలాలు టిట్కో ఇల్లు ఇళ్ల స్థలాలు,, టిట్కో ఇల్లుఎప్పుడొస్తాయి అని పేదలు ఎదురుచూస్తున్నారు. సమస్య తీవ్రంగా ఉన్నది. నందూరి ప్రసాద్ రావు నగర్‌లో మురుగు, దోమల సమస్య తీవ్రంగా ఉంది. దోమల భారీ నుండి కాపాడాలని అన్నారు.

ఈ సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు ఊరు చెరువులో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద ప్రచార యాత్ర బృందం నిరసన వ్యక్తం చేయడం జరిగింది... స్థానికులతో కలిసి ఆ ప్రాంతాల్లో నిరసన వ్యక్తం చేసాం. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో భూగర్భ జలాల అడుగడకుండా కనీసం వాడుకునేరు కూడా వాడుకోవడానికి ఉపయోగించుకునే విధంగా ఈ చెరువు ఉపయోగపడింది . దాని పాలకుల పాలకుల ముందు చూపు లేని కారణంగా ఈ చెరువును గూర్చి కొంత భాగాన్ని మార్కెట్ గానూ కొంత భాగాన్ని ఆక్రమణలతో వింపేశారు. దీని ద్వారా ఈ ప్రాంతంలో వాడుకునేరు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి శాశ్వత మంచినీటి చెరువుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్, తంబి శ్రీనివాసులు,నగర నాయకులు హుస్సేన్,టి మహేష్,, సీనియర్ నాయకులు మారెళ్ళ సుబ్బారావు. స్థానిక నాయకులు అంజిరెడ్డి నరసింహారావు,, పో కల కోటేశ్వరరావు విశ్వసేన్ తదితరులు పాల్గొన్నారు..

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం పోలీసులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)**

ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమన్ని నిర్వహించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లలో శుభ్రం చేయడంతో పాటు ఆవరణం, చుట్టూ ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని అన్ని పోలీస్ స్టేషన్లలో చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. దీంతో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత అన్నారు. అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర

### పరిసరాలను శుభ్రం చేసిన డిఆర్‌వో, ఉద్యోగులు, సిబ్బంది







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)**

రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, ఏవో విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి డిఆర్‌వో, ఏవో, అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ పరిసర ప్రాంతాలను ఉద్యోగులు, సిబ్బంది శుభ్రం చేశారు. కలెక్టర్ కార్యాలయంలోని పలు సెక్షన్లలో చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. ఒక ఉద్యమస్ఫూర్తితో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు, ఉద్యోగులందరూ పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజం కోసం తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## రూ.194.21 లక్షలతో బాలికల వసతి గృహానికి మంత్రి డోలా శంకుస్థాపన



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 15)**

కామేపల్లిలో రూ. 194. 21లక్షలతో నిర్మించనున్న బాలికల వసతి గృహానికి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన కామేపల్లి జడ్పీ హైస్కూల్ బాలికల వసతి గృహానికి శంకుస్థాపన చేశామని, కూటమి 8 నెలల పాలనలోనే ఈ హాస్టల్ మంజూరు చేసి శంకుస్థాపన చేశామన్నారు. విద్యార్థుల కోసం, విద్య కోసం మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. మన రాష్ట్ర విద్యారంగం దేశానికే ఆదర్శంగా నిలవాలన్న లక్ష్యంతో లోకేష్ కష్టపడుతున్నారు. వసతి గృహాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు, సన్న బియ్యంతో భోజనం అందిస్తామన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

### జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 15)

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఏపీ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా తెలిపారు. బాపట్ల పట్టణం బాపట్ల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల తీరు, పరీక్షా కేంద్రంలో వనరులను ఆమె పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకుందని ప్రత్యేక అధికారి చెప్పారు. బాపట్లలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రత్యేక అధికారికి వివరించారు. 7,979 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాల్సి ఉండగా 7,710 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మిగిలిన 269 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. వారి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, కళాశాల ప్రధానాచార్యులు జి కోటేశ్వరరావు, పరీక్షా కేంద్రం సి ఎస్ టి.భవాని, తదితరులు ఉన్నారు.

# డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కళ్యాణి ఆధ్వర్యంలో, స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కళాశాల అధికారులు సి. హెచ్. శ్రీనివాసులు, మన్నే శ్రీనివాసులు, కె వెంకటేశ్వర నాయక్, ఎం సుధరాణి 'బ్యాన్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి కళ్యాణి మాట్లాడుతూ కళాశాలలో 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ద్వారా 'బ్యాన్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్' నిర్వహించడం చాలా ఆనందకరమని, విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది చురుకుగా పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారని తెలిపారు. అంతేగాక విద్యార్థులు కళాశాల సమీపంలోని కాలనీలో 'ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి', 'పరిసరాలను స్వచ్ఛంగా ఉంచండి' అనే సందేశాన్ని అందించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్తేజంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిచెన్ గార్డెన్, కళాశాల భవనాల పరిసరాలను శుభ్రపరిచి, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అలాగే, పిచ్చి మొక్కలను తీసివేసి కళాశాల పరిసరాలను ప్లాస్టిక్ రహితంగా మార్చారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పర్యవేక్షించగా, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 15)

మండల కేంద్రమైన ఉలవపాడు ఐసిడిఎస్ ఆఫీసు నందు శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ టి.అరుణ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని 183 అంగన్‌వాడీ కేంద్రాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సిడిపిఓ అరుణ, సూపర్వైజర్లు పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి. అరుణ, సూపర్వైజర్లు కె.అంజమ్మ, ఏ విజయలక్ష్మి, ఎం. నాగలక్ష్మి, కె .కామేశ్వరి పాల్గొన్నారు.

# ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాకారం

**జిల్లా కలెక్టర్ ఆనంద్**
**జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు**
**ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపు**
**ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు**
**కమిషనర్ సూర్యతేజ**
**నెల్లూరు తడికలబజారులో ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన**
**ప్రజలకు క్లాత్ బ్యాగులు పంపిణీ చేసిన కలెక్టర్, కమిషనర్**









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)

ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని తడికల బజార్ సెంటర్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడోశనివారం ఒక్కొక్క లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహించినట్లు కలెక్టరు చెప్పారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలందరూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సులభంగా ఉంటుందని ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వాడుతున్నారని, ఇది ఆరోగ్యానికి, పర్యావరణానికి పెద్దప్రమాదంగా మారుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో సుమారు 10వేల ఇంకుడు గుంతలు నిర్మించినట్లు చెప్పారు. జిల్లాలో రోడ్ల నిర్మాణంలో కూడా ప్రయోగత్మకంగా ప్లాస్టిక్ వినియోగించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 25లక్షలమంది ప్రజలందరూ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు కృషిచేస్తేనే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరు లక్ష్యం నెరవేరుతుందన్నారు. అన్నివార్డుల్లో 50నుంచి 100మంది ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కేవలం ప్రతినెల మూడోశనివారమే కాకుండా ప్రతిరోజూ కూడా పరిశుభ్రత పాటిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని క్రమక్రమంగా నిషేధిస్తే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నూరుశాతం విజయవంతం అవుతుందన్నారు. ఈదిశగా ప్రజలందరూ ముందడుగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**ప్లాస్టిక్ వాడకం..క్యాన్సర్‌కు కారణం : కమిషనర్ సూర్యతేజ**

ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి కూడా అత్యంత హానికరమని, ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్‌కు కారణమని మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ అన్నారు. నగరంలోని 54 డివిజన్లలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసులు భూమిలో కరగవని, వీటిని కాల్చితే ఆ గాలి పీలిస్తే క్యాన్సర్ ప్రబలుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నయంగా బయోడిగ్రేడ్ కవర్లు, జూట్‌బ్యాగులు, క్లాత్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. వేడివేడి ద్రవాలను పాలిథిన్ కవర్లలో తీసుకెళ్లడం వలన ప్లాస్టిక్ అణువులు శరీరంలోకి ప్రవేశిస్తాయని, ఇది అత్యంత ప్రమాదకర క్యాన్సర్‌కు కారణంగా కమిషనర్ చెప్పారు. భూమిలో ప్లాస్టిక్ పదార్థాలు కరగకుండా అలాగే వుండి మొక్కలకు కూడా ప్రమాదకరమని, మొక్కల్లో ప్లాస్టిక్ పదార్థాలు కలిసి మనం తినే కూరగాయలు కూడా హానికరంగా మారతాయన్నారు. నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందించి ప్లాస్టిక్‌రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలందరికీ క్లాత్ బ్యాగులను కలెక్టర్, కమిషనర్ పంపిణీ చేశారు. స్టోన్‌హౌస్ పేట ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు, దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను కలెక్టర్, కమిషనర్ వివరించారు. ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరిస్తూ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులపై దోర్నాల హరిబాబు, శంకర్ స్కిట్ ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కామాక్షి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షిరాం జయంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

ప్రకాశం జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. "మాన్యవర్ కాన్షీరామ్ మరలా తిరిగిరా'! మాన్యవర్ కాన్షీరామ్ జయంతి కార్యక్రమం బి ఎస్ పి పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు తాటిపర్తి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. తాటిపర్తి వెంకటస్వామి మాట్లాడుతూ బహుజన ఉద్యమానికి బలమైన కర్తృత్వం" అనే పదం, ఒక పనిని చేసే స్వాతంత్ర్యం కలిగి ఉండటం అని కూడా అర్థం బహుజన సమాజానికి విశేష ప్రాముఖ్యత కలిగి ఉంది. సమకాలీన రాజకీయ, సామాజిక పరిస్థితులను పరిశీలిస్తే, మళ్ళీ మనువాద శక్తులు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సమూహాలను విభజించి వారి రాజకీయ, ఆర్థిక, విద్యా అవకాశాలను నియంత్రించేందుకు పాలకవర్గాలు పన్నిన కుతంత్రాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో బహుజన ఉద్యమ పునరుద్ధరణ కోసం కాన్షీరామ్ సాహెబ్ మార్గదర్శనం అత్యవసరం అని వెంకటస్వామి అన్నారు. బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధరణికోట



లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాన్షీరామ్ బహుజన సమాజ శక్తీకరణకు మహా నాయకుడు . కాన్షీరామ్ జీవితం పూర్తిగా అంబేడ్కర్ మిషన్ సాధనకు అంకితమైంది. ఆయన 1965లో పూణేలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నప్పుడు, అంబేడ్కర్ మిషన్ గురించి తెలుసుకుని ఉద్యమంలో చేరారు. ఉద్యోగాన్ని వదులుకొని పూర్తిగా సమాజ సేవకు అంకితమై, అసలైన బహుజన నాయకుడిగా ఎదిగారు అని లక్ష్మీనారాయణ అన్నారు. మార్కాపురం నియోజకవర్గ బి ఎస్ పి పార్టీ ఇంచార్జ్ షేక్ అజీజ్ మాట్లాడుతూ 1971లో బ్యాక్‌వర్డ్ అండ్ మైనారిటీస్ కమ్యూనిటీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ బామ్ సెఫ్ స్థాపన ద్వారా విద్యావంతుల సామాజిక భాద్యతపై అవగాహన కల్పించి బహుజన ఉద్యోగస్తులు ఐక్యత తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. ఆర్పిఐ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ దళిత షోషిత్ సమాజ్ సంఘర్షణ సమితి (డిఎస్4) ద్వారా రాజకీయ మార్పు కోసం ఉద్యమాన్ని చేపట్టారు. 1984లో బహుజన్ సమాజ్ పార్టీ ని స్థాపించి "జిస్ కి జిత్ని సంఖ్యా భారి, ఉస్ కి ఉత్ని భాగీదారి" అనే నినాదంతో రాజకీయ ప్రాతినిధ్యాన్ని కృషి చేశారని చెన్నకేశవులు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పేరయ్య , అంగలకుర్తి ప్రసాద్ , ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్ రావు , కుల రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు పినిక శ్రీనివాసరావు , డప్పు కళాకారులను రాష్ట్ర అధ్యక్షుడు జె.ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ బాబు మాదిగ , బీసీ సంఘ నాయకులు అప్పారావు , ప్రకాశం జిల్లా బీఎస్పీ పార్టీ కోశాధికారి ఎర్రయ్య, గిరిజన సంఘ నాయకులు సైదా నాయక్, ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనార్టీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు టి .ఆనంద్ , బహుజన నాయకులు జిలకర సుబ్బారావు , దళిత సంఘ నాయకులు వంశీ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతున్న కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో**
**పరీక్షలు రాయాలంటూ విద్యార్థులకు సూచన**







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

విద్య ఆవశ్యకతను తెలియజేస్తూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతున్న జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఈ దిశగా మరింత చొరవ చూపారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసే సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులతో ఈనెల ఒకటో తేదీన జూమ్ మీటింగ్ నిర్వహించారు కలెక్టర్... ఇప్పుడు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతోనూ అదే రీతిలో ముచ్చటించారు. ఈసారి ప్రత్యక్షంగా వారితో కలిసి కొన్ని నిమిషాలు గడిపారు. ఔను... శనివారం ఒంగోలులోని పి.వి.ఆర్. బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థునులతో కలెక్టర్ మాట్లాడారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను జిల్లా యంత్రాంగం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని విద్యార్థునులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. వాటిని చేరుకోవడానికి, ఉన్నత విద్యాభ్యాసానికి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పాస్పోర్ట్ లాంటివని కలెక్టర్ వ్యాఖ్యానించారు. ఈ పరీక్షలు బాగా రాయాలని " ఆల్ ది బెస్ట్ " చెప్పి విద్యార్థినులలో స్ఫూర్తిని నింపారు. ప్రతీ ఆడపిల్ల కనీసం డిగ్రీ పూర్తి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా విద్యాధికారి కె.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డు కార్యదర్శి శ్రీనివాసరావు, మండల విద్యాధికారి టి.కిషోర్ బాబు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఏ.సుధారాణి , ఇతర టీచర్లు పాల్గొన్నారు.



# అబద్ధాలు, బూతులు మిక్స్ చేసి
# అనర్గళంగా మాట్లాడే కాకాణి

## టీడీపీ ముత్తుకూరు మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)

అబద్ధాలు, బూతులను మిక్స్ చేసి అనర్గళంగా అరగంట సేపు మాట్లాడగలిగే టాలెంట్ ఉన్న ఏకైక వ్యక్తి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని టీడీపీ ముత్తుకూరు మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. నెల్లూరులోని సర్వేపల్లి టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్లికార్జున యాదవ్ మాజీ మంత్రి కాకాణిపై ధ్వజమెత్తారు. గోవర్ధన్‌రెడ్డి వ్యక్తి మా సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండటం మా ఖర్మ అన్నారు. గత ఐదేళ్లూ చేసిన పాపాలపై రాత్రి పడుకునేముందు అంతరాత్మను ప్రశ్నించుకో...సిగ్గు, శరం ఉంటే అప్పటికైనా మనిషిగా మారుతావ్ అని అన్నారు. చికాగో చేసిన పాపాలపై వారసుడొచ్చాడు పేరుతో త్వరలో సినిమా తీయబోతున్నామన్నారు. వింత వింత వ్యక్తులు రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు..అందుకు ఉదాహరణే కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రతి ఊళ్లో కొన్ని కుక్కలు ఉంటాయి..ఆ కుక్కలకు పెద్దగా ఓ ఊరకుక్క ఉంటుంది..ఆ ఊరకుక్కే గోవర్ధన్ రెడ్డి అన్నారు. కాకాణి లాంటి వ్యక్తి సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండటం ప్రజలందరి ఖర్మ అన్నారు. నిద్రలేసి పాపాలు, ద్రోహాలు చేసే గోవర్ధన్‌రెడ్డి మా నాయకుడిని దరిద్రుడుని దూషించడం వింతగా ఉంది. కల్తీ మద్యం పోసి అమాయకుల ప్రాణాలు తీసిన నువ్వు దరిద్రుడివి అన్నారు. కంటైనర్ టెర్మినల్ మూసివేతకు కారణమై 10 వేల మంది పొట్టకొట్టిన దరిద్రుడు, అష్టదరిద్రుడువి నువ్వు అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు సాయం పేరుతో రైతుల నుంచి దండకాలు చేసి ప్యాలెస్ కట్టుకున్న దౌర్భాగ్యుడు, నికృష్టుడువి అన్నారు. దరిద్రపు ముఖం వేసుకున్న నువ్వు మా నాయకుడిని నోటికొచ్చినట్టు దూషిస్తావా అని ప్రశ్నించారు. మనిషి పుట్టుక పుట్టిన ప్రతి ఒక్కరికీ అంతరాత్మ అని ఒకటుంటుంది..గత ఐదేళ్లూ బీసీలను ఏ విధంగా వేధించావో రాత్రి పడుకునే ముందు నీ అంతరాత్మను అడుగు అన్నారు. ఎస్సైలను పావుగా వాడుకుని ఎంత మంది బీసీలను అక్రమ కేసులతో వేధించావో గుర్తుందా నీకు అన్నారు. వెంకటాచలం మండలంలో ఇద్దరు ముస్లిం యువకులను ఎస్సైతో చంపించావ్ అని ఆరోపించారు. చేసిన పాపాలపై నీ అంతరాత్మను ప్రశ్నించుకో..సిగ్గు, శరం ఉండి కడుపుకు అన్నం తింటే మనిషిగా మారుతావ్ అన్నారు. మాటకొస్తే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శరీరం గురించి మాట్లాడతావ్..నీ లాగా అడ్డంగా బలవాలంటే అందరికీ ఎలా కుదురుంతదయ్యా గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఒంటికి పట్టిన కొవ్వును రెండు సార్లు తీయించుకోనొచ్చి పాత సీనిమాల్లో కనిపించే ఓ కామెడీ నటుడిలా తయారయ్యావ్, రాజకీయాలు చేయడంలో నెల్లూరు రెడ్ల తర్వాతేనని ఉమ్మడి ఏపీలోనే పేరుందన్నారు. ఆస్తులు అమ్ముకుని రాజకీయాలు చేస్తారని, ప్రజల పక్షాన ఎందాకైనా తెగిస్తారని ప్రతిష్టను సంపాదించుకున్నారు. ఇలాంటి నెల్లూరు రెడ్ల మధ్య నువ్వు చీడపురుగులా తయారయ్యావ్, నిన్ను రెడ్డి అని పిలవాలంటేనే మాకు సిగ్గుగా ఉంది. అందుకే ఇక నిన్ను చికాగో(చీటింగ్ కాకాణి గోవర్ధన్) అని పిలుస్తామన్నారు.

నెల్లూరు జిల్లా రాజకీయాల్లో బూతులు, అబద్ధాలను మిక్స్ చేసి అనర్గళంగా అర గంట సేపు మాట్లాడగలిగే ఎదవ ఎవరైనా ఉన్నారా అంటే, నువ్వు ఒక్కడివే అన్నారు. నీ చెంచాగా పనిచేసిన పోలీసు అధికారి చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఉదయగిరి నారాయణ కుటుంబానికి అండగా నిలిచి న్యాయం చేసిన ఘనత మా నాయకుడు సోమిరెడ్డిది అన్నారు. నీ జీవితంలో ప్రజల కోసం చేసిన మంచి పని ఒక్కటుందా, సోమిరెడ్డితో నీకు పోలికా కాకాణీ, ఆయనకు నీకు నక్కకు, నాగలోకానికి అంత తేడా ఉంది గుర్తుంచుకో అన్నారు. బజారు మాటలు ఇప్పటికైనా మానకపోతే నీ పై సినిమా తీయబోతున్నాం. ఆ సినిమా టైటిల్ వారసుడొచ్చాడు అని ఎద్దేవా చేశారు.

# సూర్యలంకలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 15)

మండలంలోని సూర్యలంకలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి బాపట్ల జిల్లా స్పెషల్ ఆఫీసర్ కృతికా శుక్ల,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి లతో కలిసి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకార్ జైన్, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, యం.ఆర్.ఓ. సలీమా, బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,బాపట్ల పట్టణ బిజేపి అధ్యక్షులు బి.బాల నారాయణ బాపట్ల మండల బిజేపి అధ్యక్షులు ఏ.శ్రీరామయ్య మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 15)

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం కల్లూరు గ్రామపంచాయతీ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ భాగంగా డోర్ టు డోర్ ర్ సిగ్రీ కేషన్ ఆఫ్ వేస్ట్ గురించి, కార్యక్రమాలను శుభ్రపరచుకోవడం ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సహకారం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్వచ్ఛంద కార్యక్రమాలు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపు ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు ప్లాస్టిక్ అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇట్టగుంట పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాదర్ మస్తాన్, విఆర్ఓ యుగంధర్, సచివాలయ సిబ్బంది విఓఏ, కార్యకర్త తనూజ, గ్రామస్తులు పాల్గొన్నారు

# కంభం అర్బన్ కాలనీలో సైడ్ కాలువలు నిర్మించాలి

సిపిఎం డిమాండ్

ఎన్నో సంవత్సరాలుగా అధికారులను

విన్నవించుకుంటున్నా పట్టించుకునే నాథులే లేరు

ఎన్నికల వేళ హామీలు ఇస్తారు

తరువాత మొండిచేయి చూపిస్తున్నారని స్థానిక ప్రజల ఆగ్రహం

మురికి నీళ్ల దుర్వాసనతో జీవిస్తున్న అర్బన్ కాలనీ వాసులు



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 15)

కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో ప్రజా చైతన్య యాత్ర సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పర్యటించారు. అతి పెద్ద ది అయిన అర్బన్ కాలనీ ఏర్పాటు చేసి దాదాపు 35 సంవత్సరాలు పైగా అయింది. అప్పటి నుండి ఇప్పటివరకు కాలనీలో రోడ్లు వేసారే తప్ప సైడ్ కాలువలు వేయటం మరిచిపోయారు.సైడ్ కాలువలు లేనందున ఎవరి ఇంటి ముందు వారు గుంతలు తీసుకొని మురుగునీరుని ఇళ్ళ ముందు నిలువ ఉంచుకున్నారు. దాని వలన గుంతలు నిండి మురుగునీరు ఇళ్ళ ముందుకు చేరుతుంది . ఈ మురిగినీటిలో దోమలు ఈగలు వాసనతో కాలనీవాసులు అనేక జబ్బులకు గురవుతున్నారు. ఉదాహరణకు మలేరియా, డెంగ్యూ ,టైఫాడు,లాంటివి దీనివలన మందులకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రోజువారి కూలి పని చేసుకుండే మాకు అంత స్తోమత లేదు సాయంత్రం పూట ఇళ్ళ ముందు కూర్చొని ఇరుగు,పొరుగు వాళ్ళము కనీసం మాట్లాడుకోవటానికి కూడా మాకు అవకాశం లేదంటున్నారు. ఈ మురుగునీరు ఇళ్ళ ముందుకు చేరడంతో గొడవలు జరుగుతున్నాయని కాలనీ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ,రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఉన్న ఈ సమస్య పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వ నిధులను కేటాయించి అర్బన్ అర్బన్ కాలనీలో సైడు కాలువల నిర్మాణాలు చేపట్టాలని కాలనీవాసులు, సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బృందం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తోట తిరుపతిరావు మండల నాయకులు ఎస్కే అన్వర్, కాలనీవాసులు గురవయ్య, సాయిబాబా ,రాజు,శ్రీను, మహిళలు పి ఆరిఫా షేక్, సఫియా, గాలమ్మ ,సావిత్రమ్మ, పద్మ ,లక్ష్మి, హలీమా ,బి రవణమ్మ ,ముంతాజ్ బశురం మా భూమి జ్యోతి పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 15)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 'ప్లాస్టిక్ రహిత ప్రాంగణం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి రసాయనశాస్త్ర అధ్యాపకురాలు డా. డి. సుజాత మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఏవిధంగా భాగమైందో తెలిపి దానివలన జరుగుతున్న అనర్థాలను సవివరంగా విద్యార్థులకు వివరించారు. తెలుగు అధ్యాపకుడు వై సుధాకర బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కావున విద్యార్థులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మన కళాశాలను కూడా ప్లాస్టిక్ రహిత కళాశాలగా ఉంచాలని ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన తీర్మానించుకుంటున్నామని, దానికి విద్యార్థులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గణిత శాస్త్ర అధ్యాపకులు మాణిక్యరావు గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కళాశాలలోనే కాక మీ గ్రామంలోని పరిసర ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను తెలియజేసి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల పై దాడులు నిర్వహించిన కంభం ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్

43 క్వార్టర్ బాటిళ్లు సీజ్

ముగ్గురు అరెస్టు



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 15)

మండలంలోని కంభం నుండి నాగులవరం పోవు దారిలోని చికెన్ షాప్ సమీపంలో అక్రమంగా మద్యం కలిగివున్న ఓ బెల్ట్ షాపు నిర్వాహకుడుని ప్రోహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 21 మద్యం సీసాలు స్వాదీనం చేసుకున్నారు. అదేవిధంగా కంభం గ్రామంలోని ఓ రెస్టారెంట్ సమీపంలో అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్న మరొక బెల్టు షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద 12 మద్యం సీసాలు స్వాధీనంలోకి తీసుకున్నారు. అనంతరం కంభం గ్రామంలో గల స్టేట్ బ్యాంక్ సమీపంలో మరో మద్యం బెల్టు షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద 10 మద్యం సీసాలు స్వాధీనంలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# ప్రజలు వినియోగదారుల చట్టం పై అవగాహన పెంచుకోవాలి

పొదిలి ఎంపీడీవో జి శోభన్ బాబు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 15)

ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పొదిలి వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు ధర్నాసి రామారావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఎంపిడిఓ జి శోభన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో వినియోగదారులు తమకు తెలియకుండానే పలుచోట్ల మోసాలకు గురవుతున్నారన్నారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుంటే నష్టపరిహారాన్ని యజమాని నుంచి పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. పొదిలి సిపిసి అధ్యక్షులు డి. రామారావు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ సమితి ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఏ విధంగా సేవలందిస్తుందో సవివరంగా వివరించారు. డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో వినియోగదారుల రక్షణ సమితులు ప్రజలకు అండగా నిలుస్తూ వినియోగదారుల పక్షాన పోరాడుతున్నాయన్నారు. హబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మొగల్ కరీముల్లా బేగ్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ సమితి ఎప్పుడు ప్రారంభమైంది, అప్పటినుంచి సమితి ద్వారా ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తుంది తదితర విషయాలపై వివరించారు. పొదిలి ఎంఈఓ 2 నాగలక్ష్మి మాట్లాడుతూ వినియోగదారులు చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసి మోసపోయినట్లు గుర్తిస్తే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. వెంటనే వినియోగదాల రక్షణ సమితికి ఫిర్యాదు చేసిన వారికి నోటీసు ఇచ్చి పరిహారం అందేలా చూస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర, బాలికల, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో, కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిసి సభ్యులు బి ఆర్ కె శర్మ,మూసా జానీ, మదార్ వలి,ఎండి జిలాని,జానీ బేగ్, పెద్దన్న, జిబి షా, ఎన్ అనురాధ, ఓడి షకీలా, పి కొండయ్య, పి బాలనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.







# వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హంజా హుస్సేని ఎంపిక

హర్షం వ్యక్తం చేస్తున్న మైనార్టీ సోదరులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)

నెల్లూరు నగర ఇంచార్జి , ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి సిఫారసు మేరకు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నెల్లూరు నగర నియోజకవర్గ మైనార్టీ నాయకులు హంజా హుస్సేని పార్టీ ప్రకటించారు. పై బాధ్యతతో వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీ హక్కులను పరిరక్షించేందుకు.. మైనారిటీల పక్షాన నిలబడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాట స్ఫూర్తి తో పని చేస్తానని హంజా హుస్సేని తెలిపారు. కూటమి ప్రభుత్వం మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా రాష్ట్రస్థాయిలో మైనారిటీలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. రాబోయే రోజుల్లో మైనారిటీలందరిని ఏకం చేసి.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో ముస్లింలకు, సంక్షేమం,సమ న్యాయం జరుగుతుందన్న.. భరోసా,నమ్మకాన్ని యావత్ ముస్లిం సమాజానికి కల్పిస్తామని తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# వైసీపీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాకాణి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)

ఉదయగిరి నియోజకవర్గం, వరికుంటపాడు మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొని కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రసంగించారు. ఆత్మీయ సమావేశానికి అధ్యక్షత వహించిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాటు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్, తదితరులతో పాటు, భారీ సంఖ్యలో విచ్చేసి పెద్ద ఎత్తున పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశానికి విచ్చేసిన మాజీ మంత్రి కాకాణికి స్థానిక నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారాలు, ప్రజలను వెక్కిరిస్తున్నాయి. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు, సంపద సృష్టించే మార్గాన్ని తన చెవిలో చెప్పాలని ప్రజలను కోరడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, సూపర్ సిక్స్ హామీలతో పాటు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తానని ఎన్నికల సభలలో పదే..పదే చంద్రబాబు ప్రకటించాడు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఓట్లు వేసిన ప్రజలకు సంక్షేమ పథకాల అమలు చేయాలంటే, తనకు భయమేస్తుందంటూ కహానీలు ప్రారంభించాడు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తే, చంద్రబాబు ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక, ప్రజలను నిట్ట నిలువునా మోసం చేశాడు. జగనన్న 2. 0లో కార్యకర్తలపై మరింత దృష్టి పెడతానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కష్టకాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను భుజంపై వేసుకొని మోసినవారిని, ఎప్పటికీ మర్చిపోమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, సానుభూతిపరులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని ఎవ్వరినీ విడిచిపెట్టమన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారితో అంటకాగుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బాధ పెడుతున్న అధికారులు, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. జగన్మోహన్ రెడ్డి అనేక విధాలుగా విమర్శించడంతోపాటు పదేపదే జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యుల ప్రస్తావన తీసుకురావడం దురదృష్టకరమన్నారు. చివరకు కుటుంబ సభ్యులను కూడా విడిచిపెట్టడం లేదు, వారిని కూడా అడ్డుపెట్టుకొని రాజకీయాలకు పాల్పడటం దారుణమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కూటమిపాలనలో ఎలాంటి కష్టం వచ్చినా, అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో అరాచకాలను అడ్డుకోవడంతో పాటు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అన్ని విధాలా రక్షణ కవచంగా నిలబడుతామని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏ రోజు ఎన్నికలు జరిగినా, తెలుగుదేశం పార్టీ కనుమరుగవడం ఖాయమన్నారు. ప్రజల ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుంది, జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు, కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు భయపడకుండా, పెద్ద ఎత్తున తరలివచ్చి, ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చేతులు జోడించి ధన్యవాదాలు తెలిపారు.

## 46వ డివిజన్‌లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పర్యవేక్షణలో శనివారం 46వ డివిజనలో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన,మొక్కలు నాటడం, ప్రజలలో పర్యావరణం సంరక్షణ అవగాహనను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొడ్డపాటి వెంకట్, నగర కార్యదర్శి గుంటూరు శ్రీహరి, 46వ డివిజన్ నోడల్ ఆఫీసర్ చంద్ర, 46వ డివిజన్ ప్రెసిడెంట్ ఏలూరి రవి కుమార్, అబ్బురి శ్రీను, అశోక్, పార్టీ నాయకులు హాజరయ్యారు.

## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 15)

మాచర్ల కూరగాయల మార్కెట్ నందు శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్వచ్ఛభారత్ నిర్వహించారు. మార్కెట్లో ఉన్న వ్యర్థాలను అధికారులతో కలిసి, చీపురుతో శుభ్రం చేశారు. పనిచేస్తున్న పరిసరాలు బాగున్నప్పుడే, ఆరోగ్యం బాగుంటుందని ఈ సందర్భంగా కూరగాయల వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం అటవీ శాఖ క్షేత్రస్థాయి అధికారి వారి కార్యాలయం, ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటవీ శాఖ కార్యాలయంలో మొక్కలను పరిశీలించారు. అలానే ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్య సౌకర్యాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న మందులు, కొరతగా ఉన్న వైద్య పరికరాల వివరాలను వైద్యులతో మాట్లాడి ఆరా తీశారు.

**క్లీన్ అండ్ గ్రీన్ ఎక్కడ ?**

మాచర్ల అటవీశాఖ క్షేత్ర స్థాయి కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎక్కడ అని ఫారెస్ట్ రేంజ్ అధికారి విజయలక్ష్మిని ఎమ్మెల్యే జూలకంటి ప్రశ్నించారు. ఫారెస్ట్ కార్యాలయంలో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణం పై ఆయన మండిపడ్డారు. అటవీశాఖ కార్యాలయము ఇలా ఉంటే. నియోజకవర్గం పరిధిలో ఉన్న అడవుల్లో క్లీన్ అండ్ గ్రీన్ ఉంటుందా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తిరిగి ఒక రోజు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అప్పటిలోగా కార్యాలయంలో పేరుకున్న వ్యర్థాలను తొలగించి పరిసరాలను గ్రీనీష్ గా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపాలెంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 15)

మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ నందు శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ పి.సుజాత ముఖ్య అతిథిగా నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల థీమ్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ' పై గ్రామంలో ర్యాలీ నిర్వహించి, మానవ హారం ఏర్పాటు చేసి ప్రజలందరికీ అవగాహన కల్పించి అందరిచేత "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేయించారు. తదుపరి గ్రామ శివారులో రోడ్డు పక్కన ఉన్న చెత్త దిబ్బలను తొలగించుటకు జెసిబి ఉపయోగించి ఎప్పటినుంచో పేరుకుపోయిన దిబ్బలను తొలగించే కార్యక్రమం మొదలుపెట్టారు. కార్యక్రమంలో విస్తరణాధికారి నాగేశ్వరావు, సర్పంచ్ కొర్రపాటి మమత ,పంచాయతీ కార్యదర్శి రమణమ్మ, గ్రామ నాయకులు అనుమోలు సాంబయ్య, కంటు గోపి, కొర్రపాటి సురేంద్ర, సిబ్బంది, స్థానిక నాయకులు, స్కూల్ విద్యార్థులు, ఎస్‌హెచ్‌జి మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తుడా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టండి

### ఎమ్మెల్యే ఆదిమూలం



(షణ్ముఖ వెలుగు, సత్యవేడు, మార్చి 15)

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) పరిధిలోని సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్యను కోరారు. శనివారం సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే ఆదిమూలం, తుడా ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య, అధికారులతో కలసి పరిశీలించారు. పిచ్చాటూరు మండలం ఆరనియార్ ప్రాజెక్టు వద్ద జరుగుతున్న లైట్ హౌస్ పనులను, సత్యవేడు లోని ఎన్.టి.ఆర్. పార్కు, వా నెల్లూరు వద్ద గల లే అవుట్ ను, వరదయ్య పాలెం వద్ద కాజ్ వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గం సత్యవేడు అభివృద్ధికి తుడా నుండి నిధులు వెచ్చించాలని కోరారు. ముఖ్యంగా ప్రజలకు ఎంతో ముఖ్యమైన వాటిని పూర్తి చేయాలని అన్నారు. ఎన్‌టిఆర్ పార్కుల్లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, ఆహ్లాదకరమైన వ్ఞాతావరణాన్ని కల్పించాలని అన్నారు. లే అవుట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదయ్య పాలెం ప్రజలకు ఇబ్బందిగా మారిన కాజ్ వే నిర్మాణానికి సహకరించాలని కోరారు. పార్కుల్లో వాకింగ్ టాక్ ఏర్పాటు చేసి వసతులు కల్పిస్తామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై పరిశీలన నిధుల సర్దుబాటు బట్టి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. తుడాకు ఆదాయ మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ పల్లి కొండేశ్వరస్వామి వారిని ఎమ్మెల్యే, ఉపాధ్యక్షులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సిపిఓ దేవి కుమారి, ఈ.ఈ. రవీంద్ర, ఉద్యానవన శాఖాధికారి మాలతి, పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## నేడు మాలల సాంస్కృతిక కళలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

ఈ నెల 16వ తేదీన ఆదివారం సాయంత్రం 4గంటలకు ఒంగోలు నెల్లూరు బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ కళా ప్రాంగణంలో మాలల సాంస్కృతిక కళలకు సంబంధించి, కళా ప్రదర్శనలు జరుగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుమారు లక్ష మాల కుటుంబాలు ఈ కళా ప్రదర్శనలపై ఆధారపడి నేటికీ దుర్భర మైన జీవితాలు అనుభవిస్తూ వున్నారు.వీరికి నేటి వరకూ ఏ ప్రభుత్వాలు నుండి ఎటువంటి ఆదరణ లభించలేదు.వీరికి ప్రభుత్వం నుండి పెన్షన్ ,పక్కా గృహాలు,సంక్షేమ పథకాలు ఇప్పించేందుకు ,వ్యయ ప్రయాసలతొ ఏర్పాటు చేసినదె ఈ మాలల సాంస్కృతిక కళా జాతర.మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండెల.కృష్ణ నిర్వహణలో జరుగుతుందన్నారు. ఈ కళా జాతరలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి ,మాలమహాభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు ,యస్ .యన్ .పాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.యన్ .విజయకుమార్ ,మాల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్,వాగ్గేయ కారులు,కేంద్ర సాంస్కృతిక అవార్డ్ గ్రహీత, తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న,మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటి ప్రొఫెసర్ ,మల్లెమాల పత్రిక వ్యవస్థాపకులు డాక్టర్ జి.వి.రత్నాకర్, తెలంగాణ సాంస్కృతిక ఛైర్మన్ డాక్టర్ వెన్నెలా గద్దర్ గుమ్మడి, పాల్గొంటారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, కులసంఘాలు, మేధావులు, అభ్యుదయ వాదులు కుటుంబ సమేతంగా వచ్చి కళా ప్రదర్శనలను తిలకించి,కళా కారులను ప్రోత్సహించి జయప్రదం చేయాలని పత్రికా ముఖంగా మాల యువసేన వ్యవస్థాపకులు, దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు విజ్ఞప్తి చేశారు.

# మహిళా రక్షణే మా ప్రథమ కర్తవ్యం

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
### శక్తి టీములను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ
### మహిళలు, చిన్నారుల రక్షణకు శక్తి టీంలు ఏర్పాటు
### ఆరుగురు సభ్యులతో ఆరు బృందాలుగా
### 36 మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రతకై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు రూపొందించిన "శక్తి" యాప్‌ను మార్చి 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులకు భద్రతే లక్ష్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా జిల్లాలో శక్తి టీమ్స్‌ను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. క్రొత్తగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్‌తో జిల్లా పోలీసు కార్యాలయంలో మమేకమై, వారు నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలను జిల్లా ఎస్పీ వివరించారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు,అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేసామని ఎస్పీ తెలిపారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా ఉంటుందని, ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. మహిళల రక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలను చేపట్టడంతో పాటు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరు బృందాలు ఒంగోలు -3, దర్శి -1, కనిగిరి -1, మార్కాపురం -1 సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తాయన్నారు. ఈ టీమ్స్‌లో ఎస్ఐ నేతృత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది, ముగ్గురు కానిస్టేబుళ్ల మొత్తం ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తాయన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్‌నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112, 100 కాల్స్‌తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంనకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టేలా సూచించారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా సూచనలు చేశామన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించేలా టీమ్స్ తెలియజేశామన్నారు. వారితో బాడీ వరన్ కెమెరా, డ్రోన్‌లతో నిఘా ఉంటుందన్నారు. ఒన్ టచ్ ఎస్‌వోఎస్ బటన్- వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుందన్నారు. షేక్ ట్రిగ్గర్, హ్యాండ్ గెస్చర్ ఎస్‌వోఎస్ యాప్ ఓపెన్ చేయకుండానే ఎస్‌వోఎస్ అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లోకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూంకి పంపబడుతుంది. దీని ద్వారా పోలీసు అధికారుల తక్షణ స్పందించారు.



**కీ ఫీచర్స్ :** ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు, మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్ లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్‌ను ఈ "శక్తి" యాప్‌లో పొందుపరచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, మహిళా పియస్ సిఐ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా అజయ్ కుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# 19న సంకల్ప్ మెగా జాబ్ మేళా పాల్గొననున్న 50కు పైగా బహుళ జాతీయ కంపెనీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన శ్రీ హర్షిని డిగ్రీ కాలేజ్ , ఒంగోలులో 50కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో నిర్వహించబోతున్న సంకల్ప్ – మెగా జాబ్ మేళా కార్యక్రమం యొక్క ప్రచార గోడపత్రికలను కలెక్టర్ ఆఫీస్ నందు విడుదల చేశారు కలెక్టర్ తమీమ్ అన్సారియా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం , సీడ్ ఆఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన 50 కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో శ్రీ హర్షిని డిగ్రీ కాలేజ్ ఒంగోలు నందు సంకల్ప్ – మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమం నకు ఒంగోలు నియోజకవర్గం, జిల్లాలోని పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 సంవత్సరముల నుంచి 30 సంవత్సరముల మధ్య గల నిరుద్యోగ, యువతీ యువకులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు జీతం 12,000 నుంచి 35,000 వరకు ఇవ్వబడుతుందని, అదేవిధంగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా క్రింద తెలుపబడిన వెబ్సైట్ లింక్ నందు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జయ రవితేజ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే.రవితేజ యాదవ్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఏపీఎస్ఎస్డీసీ, ఎం.శ్రీను,ఏడీఎస్డీవో,ఏపీఎస్ఎస్డీసీ షేక్ ఈస్ భాష, ప్లేస్మెంట్ ఆఫీసర్, ఏపీఎస్ఎస్డీసీ ఈ.శ్రీనివాసచారి, హెచ్ఆర్ అండ్ ఎంఐఎస్, ఏపీ ఎస్ఎస్ డీసీ కె.సాయి ప్రణీత్, ఎస్టీవో తదితరులు పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ లింకు:నైపుణ్యం.ఏపీ.జీవోవి.ఇన్. మరిన్ని వివరములకు ఈ క్రింద తెలుపబడిన నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ.విద్యాసాగర్ 7989244381, ఎస్కే భాషా సెల్ 9963005209ను సంప్రదించాలన్నారు.

# జివిఎస్ఎంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 15)

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని" కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ మాణిక్యరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వినియోగదారుల హక్కుల ప్రాముఖ్యతను మరియు వ్యాపారస్తుల మోసపూరిత చర్యల నుంచి న్యాయం పొందే మార్గాల గురించి చక్కగా విద్యార్థులకు వివరించారు. కన్జ్యూమర్ క్లబ్ కన్వీనర్ ఎస్ హరిత మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం భవిష్యత్ తరాలకు "సస్టైనబుల్ సొసైటీ "అందించాలని థీమ్ తీసుకోవడం జరిగిందని, వినియోగదారులందరూ ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులని ఉపయోగించాలని దీని ముఖ్య ఉద్దేశం అని సూచించారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ డి. సుజాత గారు ఆహార పదార్థాల్లో విషపూరిత కల్తీ ల గురించి వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదాలను కలిసిన అల్లాడి వినోద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)

నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వినోద్ కుమార్‌రెడ్డి శనివారం సాయంత్రం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, తదితరులను ఆదాల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఒక్క రాంగ్ స్టెప్ జీవితాన్ని నాశనం చేస్తుంది

## డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 15)

ఒక్క రాంగ్ స్టెప్ జీవితాన్ని నాశనం చేస్తుందని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ద్వారా జీవితాన్ని బంగారు మయం చేసుకోవచ్చుని కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలియజేశారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో నీ బీసీ వసతి గృహాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని శనివారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల్లో ఫెయిల్ అయితామని భయాన్ని వీడి ధైర్యంగా మనోస్థైర్యంతో రాయడం ద్వారా విజయాన్ని సాధించవచ్చుని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, బాలికల రక్షణ కోసం శక్తి యాప్, శక్తి టీంలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎస్సై తుళ్లూరు శ్రీరామ్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌లు మాట్లాడుతూ విద్య ద్వారా పేదరికాన్ని జయించవచ్చుని, దీనిద్వారా ఉన్నత స్థానాలను అలంకరించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయకులు డి.ఎస్.పి, ఎస్సైలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమ అధికారినీ సోమలి బాయ్, బిసి ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు పల్లా మాలకొండరావు, చీర్ల నాగార్జున యాదవ్, బీసీ ఐక్యవేదిక నాయకులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, శేష బ్రహ్మాచారి, ఓబులేసు, సుబ్బారావు, పొట్టేళ్ల మాలకొండయ్య, గోపిశెట్టి బాలచెన్నారావు, దేపూరి వెంకటేశ్వర్లు, చింతలపూడి తిరుపాలు, చింతలపూడి వెంకటేశ్వర్లు, చెరుకూరి నరసింహారావు, చింతం బాలకృష్ణ, చింతలపూడి కరుణాసాగర్, రాచర్ల వెంకటనారాయణ, బారాయి మామ్, వెలుతుర్ల కొండలు, చింతలపూడి వాసుదేవరావు, నారాయణమ్మ, ఫాతిమా, మాధవ, బాలు, ఆరిఫ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జార్జిలో "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 15)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ " కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారి ప్రొఫెసర్ సురేష్ కుమార్ ఆధ్యర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు డీన్ డాక్టర్ మస్తానయ్య ప్రారంభించారు. మాజీ మంత్రి, కళాశాల సాంకేతిక సలహదారు డాక్టర్ అదిమూలపు సురేష్, తమ సందేశంలో కాలుష్యం నియంత్రణ ద్వారా పరిశుభ్రత పాటించడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర సాధన సాధ్యం అన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి కళాశాల ఆవరణలో స్వేచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు,అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత స్వచ్ఛత వైపు పయనించాలి






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)

విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ హాజరైన జిల్లా కలెక్టర్ ఆనంద్, కమిషనర్ సూర్యతేజ యువత స్వచ్ఛత వైపు పయనిస్తూ పదిమందికి అవగాహన కల్పించాలని విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ అల్లం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, కేంద్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో విఆర్సి నుంచి స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, మునిసిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రారంభించారు. విక్రమసింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కంటే స్వచ్ఛత ముఖ్యమని జాతిపిత గాంధీజీ సూక్తిని ఈ సందర్భంగా గుర్తుచేశారు.దీనిని బట్టి స్వచ్ఛత గొప్పతనం తెలుస్తుందన్నారు. యువత అందరూ ఆరోగ్య భారత్, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. మన పరిసరాలు పరిశుభ్రంగా వుంటే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఆలోచనలు మంచిగా వుంటాయని ఉద్బోధించారు. యువత స్వచ్ఛత వైపు పయనిస్తూ పదిమందికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సిద్ధించి 2047కు భారతదేశానికి వంద సంవత్సరాలు పూర్తవుతుందని, భారతదేశంలో 150 కోట్ల మంది జనాభా ఉన్నారని, ఇందులో 40 నుండి 50 కోట్ల మంది యువత ఉన్నారని, ఈ మానవ వనరులు మన దేశ సంపదని, ఈ వనరులను జాగ్రత్తగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థను ముందంజలో నిలిపేందుకు ప్రధానమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇదే స్ఫూర్తితో భారతదేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించేందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ సమాజంలో సేవాకార్యక్రమాలు చేపట్టడం, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకే లభిస్తుందని, ఇది గొప్ప మధురానుభూతినిస్తుందని కలెక్టర్ చెప్పారు. తాను కూడా కాలేజీ రోజులలో %చీూ% లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని, మీతో కలసి పాల్గొంటే కాలేజీ రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. మీరు చేసే ఈ చిరు ప్రయత్నాలతో దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళ వచ్చన్నారు. మానవనరుల తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, చిన్నప్పటి నుంచే స్వచ్ఛ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పలు సంస్థలు కలిసిపనిచేసినప్పుడే స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లవచ్చున్నారు. ఈ కార్యక్రమ స్ఫూర్తితో తమ సొంత గ్రామాల్లో కూడా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విక్రమసింహపురి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున చేపట్టడం చాలా మంచి పరిణామన్నారు. ఎన్ఎస్ఎస్‌లో భాగస్వామ్యమై సమాజహితం కోసం కార్యక్రమాలు చేపట్టడం ఒక మంచి అనుభూతిగా కమిషనర్ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడోశనివారం ఒక్కొక్క థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఈ వారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. మనమంతా పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నుంచి ప్రత్యామ్నయ వస్తువులను వినియోగిస్తూ మనచుట్టుపక్కల అందరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. నెల్లూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంటును ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒకటిన్నర సంవత్సరంలోనే ఈ ప్లాంటు నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నెల్లూరులో ఇక నుంచి డంపింగ్ యార్డు కూడా ఉండదని చెప్పారు. తడి చెత్త, పొడిచెత్త వేరుచేయడం కూడా చాలా ముఖ్యమని, మైక్రో ప్లాస్టిక్ వలన మన ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరని పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ సిహెచ్ విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్లం ఉదయభాస్కర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ కో ఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని లారీ ఢీ వ్యక్తి, ఐదు గొర్రెలు మృతి



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 15)

మండలంలోని మల్లాపాలెం వద్ద 565 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గొర్రెలను ఆధారం చేసుకుని జీవిస్తున్న రాములు నాయక్ రోడ్డు ప్రమాదంలో రూపంలో వచ్చిన మృత్యువుకు బలయ్యారు. దీంతో ఆ కుటుబం రోడ్డున పడింది.. నరజాముల



తాండా వాసి అయిన రాములు నాయక్ మరో వ్యక్తి ఉదయాన్నే తన దగ్గర ఉన్న గొర్రెలను మేపుకోవడానికి ఉదయాన్నే ప్రయాణమై, మల్లాపాలెం వద్ద జాతీయ రహదారి 565 పై గొర్రెల మందను తీసుకొని వెళుతున్న క్రమంలో గుర్తు తెలియని లారీ రాములు నాయక్ మేపుతున్న గొర్రెల మందపై దూసుకు వెళ్లింది. ఈ ప్రమాదంలో రాములు నాయక్ అక్కడికక్కడే మరణించగా 5 గొర్రెలు కూడా మృతి చెందాయి. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మాచర్ల నుంచి యర్రగొండపాలెం పోతున్న గుర్తు తెలియని లారీ తొక్కించుకొని పోయిందని అక్కడ ఉన్న వ్యక్తులు చెబుతున్నారు. గొర్రెల విలువ ఒక లక్ష రూపాయలు ఉంటుందని బంధువులు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 15)
మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఎన్. విజయ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆఫీస్ స్టాఫ్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. పారిశుద్ధ్య కార్మికులకు ఎంపీడీవో చేతుల మీదుగా యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మి, ఉపసర్పంచ్ ఈవో (పీ ఆర్ అండ్ ఆర్డి) శ్రీనివాసరావు,, ఏపీవో షేక్ అబ్దుల్, పంచాయితీ కార్యదర్శి కె వీరయ్య, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 15)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలో స్వగృహం వద్ద శనివారం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. వారిలో చీద లక్ష్మీనారాయణకు రూ.50,000, దొడ్డేటిపల్లి రామమూర్తికి రూ.1,50,214, గుట్టమల్ల ఆదినారాయణకు రూ.30,000, గౌడపేరు భాస్కర్‌కు రూ.20,000, కేసరి లక్ష్మి కేఆర్ఆఫ్ కేసరి సాయికుమార్‌రెడ్డికి రూ.1,36,345, దుంప చెన్నమ్మకు రూ.95,317, ముంగమూరి చిన్న గంగయ్యకు రూ.1,53,484, వెన్నపూస కోటేశ్వరరావుకు రూ.1,21,656, భోగిరెడ్డి చిన్న రత్తమ్మకు రూ.1,28,984, కుంచాల అభిరామ్ కేర్ఆఫ్ కుంచాల అలేఖ్యకు రూ.30,600, చాబోలు లక్ష్మమ్మకు రూ.70,000, మంగమూరి వరలక్ష్మి కేఆర్ఆఫ్ సునీల్ జాకల్‌కు రూ.1,89,847, బొల్లినేని సుహాసినికి రూ.1,15,639, బైసాని ఉమా వరలక్ష్మికి రూ.1,94,581, ద్రోణాదుల కృష్ణయ్యకు రూ.57,741, సాగంరెడ్డి చిన్న రాములకు రూ.7,00,000, కాకర్ల వెంకట లక్ష్మమ్మకు రూ.2,25,000, గొట్టిముక్కుల నారాయణకు రూ.2,50,000. రీయింబర్స్మెంట్ అమౌంట్ (15) రూ.15,44,408, ఎల్వోసీ (3) రూ.11,75,000 మొత్తంగా రూ.27,19,408ల చెక్కులు అందించారు.

## శ్రీధనమళ్లీలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 15)
తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం శ్రీధనమళ్ళీ గ్రామపంచాయతీ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ భాగంగా డోర్ టు డోర్ ర్ సిగ్రీ కేషన్ ఆఫ్ వేస్ట్ గురించి, కార్యక్రమాలను శుభ్రపరచుకోవడం ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సహకారం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్వచ్ఛంద కార్యక్రమాలు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు ప్లాస్టిక్ అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లేటి ప్రసాద్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాదర్ మస్తాన్ ,విఆర్ఓ యుగంధర్ ,సచివాలయం సిబ్బంది, విఓఏ కార్యకర్త సుభాలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరికుంటపాడును పరిశీలించిన మాజీ మంత్రి కాకాణి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 15)
వరికుంటపాడు అగ్రిగోల్డ్ భూములలో జరిగిన భారీ దోపిడీ పై జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి పరిశీలించారు. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కనియంపాడు గ్రామంలో అగ్రిగోల్డ్ భూములను జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీ మేరీగా మురళీధర, ఉదయగిరి వైసిపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కలిసి వైసీపీ నెల్లూరు సిటీ ఇన్చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. అధికారపార్టీ అండతో తెలుగు తమ్ముళ్లు సిఐడి అండర్‌లో ఉన్న అగ్రిగోల్డ్ భూముల్లో కోట్ల రూపాయల విలువ చేసే జామాయిల్ చెట్లను యథేచ్ఛగా నరికి అమ్మి సొమ్ము చేసుకుంటున్న విషయాన్ని మీడియాకు వివరించారు. ఒక్క వరికుంటపాడు మండలంలోనే అగ్రిగోల్డ్‌కు సంబంధించి భూముల్లో.. కలపను అమ్మి టిడిపి నేతలు మూడున్నర కోట్ల రూపాయల దోపిడికి పాల్పడ్డారని జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. పేదలకు చెందాల్సిన అగ్రిగోల్డ్ భూములను ఇలా అక్రమంగా బక్షిస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన అగ్రిగోల్డ్ భూముల్లో యథేచ్ఛగా అక్రమాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారా అని మండిపడ్డారు. అగ్రిగోల్డ్ భూముల్లో ఇష్టారాజ్యంగా.. దోపిడీ జరుగుతుంటే.. రెవెన్యూ, పోలీసు వ్యవస్థల కళ్ళకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే అగ్రిగోల్డ్ భూముల్లో 60 ఎకరాల్లో కలపను అక్రమంగా అమ్మి టీడీపీ నేతలు పేదల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. అధికారుల కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న భూముల్లోనే ఇలా జరిగిందంటే ప్రజల ఆస్తులకు ఎలాంటి రక్షణ ఉంటుందో అర్థం కావడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలే ఇలాంటి దోపిడీలకు పాల్పడుతుంటే.. అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేక చేతులెత్తేసిందన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం మౌనం పాటిస్తుందంటే రేపు ప్రైవేటు వ్యక్తుల ఆస్తులకు రక్షణ ఉంటుందా అన్న సందేహం ప్రజల్లో ప్రతి ఒక్కరికి కలుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు ఇలాంటి పరిస్థితులు చోటు చేసుకో లేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఏకతాటిపై కొచ్చి, తమకు జరుగుతున్న అన్యాయాలను, అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వారు వరికుంటపాడు తహసీల్దార్‌ను కలిసి అగ్రిగోల్డ్ భూముల్లో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.





# 27వ డివిజన్ సచివాలయంలో "స్వచ్ఛంధ్రా స్వర్ణాంధ్ర" సమావేశం

### స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన ప్రభుత్వ కార్యదర్శులు, పార్టీల ప్రతినిధులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కాలుష్య రహిత ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ఉద్యమం సమావేశాలను నిర్వహిస్తూ ప్రజలందరి చేత స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞను చేయిస్తున్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు 27వ డివిజన్ పరిధిలో రాజా పానగల్ రోడ్డు లోని సచివాలయంలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర సమావేశం ఏర్పాటు చేశారు. స్వచ్ఛాంధ్రా ప్రతిజ్ఞ నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలకొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ... ఈరోజు నుండి నా తోటి వారికి కూడ స్వచ్ఛత కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చెయ్యటం పై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. అని ప్రతి ఒక్కరూ సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచులు వాడకం మానేద్దాం – ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. ప్లాస్టిక్ పాత్రలో ఆహారం హానికరం – స్టీలు పింగాణి మట్టి పాత్రలు శ్రేయస్కరం. కాగితం గుడ్డ సంచులు వాడండి – పర్యావరణాన్ని కాపాడండి. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను వాడకండి. ప్లాస్టిక్ వాడకం తగ్గించుకుందాం – ప్రకృతి సంపదను రక్షించుకుందాం. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి అందరం భాగస్వాములు అవుదామంటూ ప్రతినపూనారు. సమావేశంలో 27వ డివిజన్ కార్పొరేటర్ జడ వెంకటేష్, డివిజన్ నోడల్ అధికారి వేంకటేశ్వర్లు, 27వ డివిజన్ టీడీపి యూనిట్ ఇన్చార్జి పప్పు శ్రీనివాసరావు, డివిజన్ పరిధిలోని వివిధ విభాగ కార్యదర్శులు ఆర్ బాలకృష్ణ నాయక్ ఎన్ గోవిందరాజులు ఆర్ హరికృష్ణ వై సుమాంజనేయులు ఏం పద్మలత కె. అపర్ణ రాణి, జి .సాయి ,రూపాంజలి సాగర్ కే శిరీష టీ దేవికా రాజ్యలక్ష్మి ఏ కరుణ జయలక్ష్మి ఎస్‌కేఎస్ దాని, కోమలి, తిరుమల, అనిత, భవాని, ఎన్ నాగార్జున, వెంకటేశ్వర రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఉన్నత లక్ష్యాల సాధనకు యువత కృషి చేయాలి

### శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు

### నృత్యాలతో అలరించిన విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 15)
భవిష్యత్ భారతం తరగతి గదుల్లోనే యువత రూపంలో రూపుదిద్దుకుంటుందని యువతను ప్రోత్సహిస్తే వారు సమున్నత లక్ష్యాల సాధనకు తప్పక కృషి చేస్తారని విజయ శిఖరాలను అధిరోహిస్తారని సిఎస్ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం శర్మ కళాశాల సెమినార్ హాలులో ఏర్పాటైన కళాశాల వార్షికోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. యువత నాయకత్వ లక్షణాలను అల వరచుకోవాలని సూచించారు. సిఎస్ఆర్ శర్మ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, ట్రెజరర్ ఓరుగంటి నరసింహ శాస్త్రి మాట్లాడుతూ ఏడు దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన సిఎస్ఆర్ శర్మ కళాశాలలో చదివిన ఎంతోమంది తర్వాత కాలంలో పలు రంగాలలో రాణించి తామేమిటో రుజువు చేశారని పేర్కొన్నారు, శర్మ కళాశాల విద్యార్థులు పలు పోటీలలో పాల్గొని బహుమతులను సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.విజేతలను జ్ఞాపికలతో మెడల్స్ తో సత్కరించారు. విద్యార్థుల అభ్యున్నతికి వారిని ప్రోత్సహించేందుకు శర్మ కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని వివరించారు. సిఎస్ఆర్ శర్మ విద్యాలయ ప్రిన్సిపాల్ దిగ్విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మానవీయ విలువలను చక్కటి వ్యక్తిత్వాన్ని సంస్కారాన్ని అలవర్చుకోవాలని సమాజానికి మార్గదర్శకులుగా మారాలని కోరారు . శర్మ కళాశాల తెలుగు లెక్చరర్ మాజేటి వెంకట సుబ్బయ్య శాస్త్రి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఇంగ్లీష్ లెక్చరర్ గాయత్రి పర్యవేక్షణలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు కోలాట ప్రదర్శన అందరిని అలరించాయి, శర్మ కళాశాల విద్యార్థులు కళాశాలకు వాటర్ క్యాన్లు, వైట్ బోర్డులను బహూకరించారు. వారిని కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.





